17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 26 జనవరి 2024 : పేజీలు 12

## ఓటు ప్రజల చేతిలో

# వజ్రాయుధం

● ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
● జాతీయ ఓటర్ల దినోత్సవంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
● గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన అధికారులు, జిల్లా కలెక్టర్ గౌతమ్
● విద్యార్థులు, ఓటర్లకు ప్రశంసాపత్రాలు, అవార్డులు, ఎపిక్ కార్డుల అందచేత





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఓటు అనేది ప్రజల చేతుల్లో ఆయుధమని దానిని తప్పకుండా వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లిలోని జేఎన్టీయూ ఆడిటోరియమ్లో జరిగిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజల చేతుల్లో ఆయుధమని... దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఓటు వేసి మంచి భవిష్యత్తును నిర్ణయించడం అనేది మన చేతుల్లో ఉందన్నారు. మిగతా 2లో

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి

# కృషి చేయాలి

## ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: వ్యాపారులతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఇటీవల పలువురు వ్యాపారులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. స్పందించిన ఆయన గురువారం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు, వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి అమీర్ పేట డివిజన్‌లోని కనకదుర్గమ్మ దేవాలయం నుండి గురుద్వార్ వరకు కాలినడకన పర్యటించారు. ఈ సందర్భంగా వ్యాపారులు, పోలీసు అధికారులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు సూచనలు చేశారు. షాపుల ముందు మార్జిన్ ఏర్పాటు చేసి అందులో మాత్రమే ద్విచక్ర వాహనాలను నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర వాహనాలను గురుద్వార్ వద్ద గల నాలాపై ఉన్న స్థలంలో మిగతా 2లో

## టిఎన్‌జివో హైదరాబాద్ జిల్లా

# డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ



వివరాలు 3లో

## క్రీడలు మానసిక వికాసానికి

# ఎంతో అవసరం

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద




జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థులు సాధించే విజయాల్లో మానసిక, శారీరక దృఢత్వం కీలకపాత్ర పోషిస్తాయని, క్రీడలు మానసిక వికాసానికి ఎంతో అవసరమని, మానసిక ఒత్తిడి లేని చదువుతో విద్యా ర్థులు మరింత ఎక్కువ చదు వులో రాణిస్తారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొ న్నారు. గురువారం 129 - సూరారం కాలనీ డివిజన్ షాపూర్ నగర్ పూర్ణిమ హై స్కూల్ నందు నూతనంగా మిగతా 2లో

# ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం







**మొదటి పేజీ తరువాయి :**
రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కును మొదటిసారి వినియోంచుకున్న యువత ఎంతో ఆనందంగా ఓటు వేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికలు ఎంతో విజయవంతం అయ్యాయని... రాష్ట్ర వ్యాప్తంగా 3.26 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఎంతో ఆనందకరమన్నారు. ఈ ఎన్నికలు దేశానికి రోల్మోడల్గా నిలిచాయని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఓటింగ్ విషయంలో ముఖ్యంగా యువత ఓటింగ్ రోజును సెలవు రోజుగా కాకుండా తమ భవిష్యత్తును నిర్ణయించే రోజుగా భావించి తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గవర్నర్ కోరారు. హైదరాబాద్లోని ఐటీ కంపెనీలకు కూడా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యేకంగా ఓటు హక్కు ఉన్న వారిని వినియోగించుకునేలా సెలవులు ఇచ్చేలా సౌకర్యాలు కల్పించిందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రాధాన్యతను ఆమె తెలిపారు. ఓటు అంటే బుల్లెట్ అని అనుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న వారు ఈ ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో ఉండటం గర్వించదగిన విషయమని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. ఓటు హక్కు అనేది ఒక బాధ్యతగా భావించి యువత తప్పకుండా తమ ఓటు వేయాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ పోలింగ్ బూతులలో తగిన వసతులు కలిపించాలని అన్నారు. పోలింగ్ బూత్లలో వద్దకు రాలేని దివ్యాంగులు, వృఎద్ధుల కోసం ఇంటి వద్ద నుంచే ఓటు వేసే విధంగా కూడా ఏర్పాటు చేయడం అభినందనీమయమన్నారు. మంచివారిని ఎన్ను కుంటే సుపరిపాలన అందించగ లరని తెలువు తూ భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లిలాం టిదని... దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అసెంబ్లీ ఎన్నికలను రాష్ట్రంలో ఇటీవల విజయవంతం చేసినందుకు ఎన్నికల అధికారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా అబ్రహాంలింకన్ మాటలను ఆయన గుర్తు చేశారు. యువత ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాల్సిందిగా పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువత ఓటు వేయాలని తెలిపారు. ప్రస్తుతం ఓటు శాతం గ్రామీణ ప్రాంతాల్లో పెరగగా... హైదరాబాద్ వంటి పట్టణాల్లో తగ్గిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాలు, పట్టణాల్లో ఓటింగ్ శాతం పెరిగేందుకు మరింత కృాఎషి చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ముఖ్యంగా యువత ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్రాజ్ మాట్లాడుతూ 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 2011 నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా కొత్తగా ఓటర్ల నమోదుకు సంబంధించి కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారు 9.99,667 ఓటర్లు నమోదైనట్లు వివరించారు. అలాగే 2023 సంవత్సరంలో 7.50 లక్షల మంది ఓటర్లు ఉన్నారని... ఫిబ్రవరి 8వ తేదీ వరకు మరింత పెరుగుతుందన్నారు. అలాగే ఆన్లైన్లో, బీఎల్వోల ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని వికాస్ రాజ్ కోరారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు విజయవంతంగా జరిగాయని... 80 సంవత్సరాలు నిండిన వారు, దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్కు ముందుగా పోలీసులు గౌరవ వందనం చేశారు... రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి, సీఈవో వికాస్రాజ్, అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, జిల్లా కలెక్టర్ గౌతమ్ తదితరులు పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, ఆయా పోటీల్లో విజేతలైన విద్యార్థులు, సిబ్బందికి ప్రశంసాప త్రాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, అధికారులు అందచేశారు. అలాగే ఎపిక్ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక వికాసానికి ఎంతో అవసరం



**మొదటి పేజీ తరువాయి :** ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ను హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ దైనందిన జీవితంలో క్రీడలను ఒక భాగం చేసుకోవాలని విద్యార్థులకు పిలువునిచ్చారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్, కుత్బుల్లాపూర్ టిఆర్ఎస్ ఎంఎ చైర్మన్ డి. జానకి రాములు మాట్లాడుతూ విద్యార్థుల అభివృాఎద్ధి కోసం ఎన్ని సౌకర్యాలు అయినా కల్పించడానికి పాఠశాల సిద్ధంగా ఉంటుందన్నారు. నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి చేస్తానని చెప్పే నాయకుల సంఖ్య సాధారణంగా ఎక్కువేనని, కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి అభివృాఎద్ధి చేసే నాయకులు అరుదని అలాంటి నాయకులలో ఎమ్మెల్యే కేపీ.వి వేకానంద ఉండడం చాలా సంతోషకరమన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభివృాఎద్ధి విషయంలో ఇలాగే ముందుకు సాగుతూ పౌర్ణమి నాటి చంద్రుడు వలె ఎప్పుడు వెలుగుతూ చల్లగా ఉండాలన్నారు. అదేవిధంగా పెద్దరికానికి విలువనిస్తూ తనకు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యానారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఫిరోజ్, కంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్ డబ్బు కిరణ్, సీనియర్ నాయకులు చింతల దేవేందర్ యాదవ్, స్కూల్ కరస్పాండెంట్ పూర్ణచందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**నిలువుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్ పోలీసు అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తోపుడుబండ్ల నిర్వాహకులు ఇష్టానుసారంగా రోడ్లపైకి వస్తున్న కారణంగా కూడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని దృష్టికి తీసుకువచ్చారు. వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్రమపద్ధతిలో వ్యాపారాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన ట్రాఫిక్, పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అమీర్ పేట మార్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్మీత్ సింగ్, అశోక్ పురోహిత్, ఉత్తమ్ రాజ్ పురోహిత్, గులాబ్ సింగ్ రాజ్ పురోహిత్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, జనరల్ సెక్రటరీ సంతోష్, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కర్నాకర్ రెడ్డి, సురేందర్ సింగ్, గోపిలాల్ చౌహాన్, లక్ష్మి, లలితా, ఎస్సార్ నగర్ ఎస్హెచ్ఓ పివి రామ్ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సీసాలో పాత సారాయిలా కాంగ్రెస్ పాలన సాగుతుంది

### గన్ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిజెపికి చెందిన పలువురు కార్పొరేటర్లు గురువారం జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ కు పలు ప్రశ్నలతో కూడిన వినతి పత్రం తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీష్వ మాట్లాడుతూ... ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలన, కొత్త సీసాలో పాత సారాయిల సాగుతుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తి కావస్తున్న, ఇంతవరకు జిహెచ్ఎంసిలో పలు సమస్యలకు సమాధానం దొరకటం లేదని అన్నారు. కౌన్సిల్ మీటింగ్ పై ఇంతవరకు స్పష్టతలేదని, మున్సిపల్ శాఖ విధులు నిర్వహిస్తున్న మంత్రి ఎవరో తెలియడం లేదని , జిహెచ్ఎంసి కి సంబంధించిన పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులకు చెల్లింపులు జరిగాయా లేదా అని కమిషనర్ ను అడిగామన్నారు. గత బి ఆర్ ఎస్ పాలనలో నగర అభివృాఎద్ధి కుంటుపడిపోయిందని, కౌన్సిల్ సమావేశాలు తమ పార్టీ సమావేశాల్లా గా మొక్కుబడిగా జరిపారని అన్నారు. వీటన్నింటినీ గమనించిన ప్రజలు ,బిఆర్ఎస్ కి గత ఎన్నికల్లో బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వము కూడా గత ప్రభుత్వం బాటలో నడవకుండా ,ప్రజలు ఆశించినట్లుగా నగరంలో పరిపాలన సాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే తాము తెలిపిన వినతి పత్రంలోని ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని కమిషనర్ ను కోరినట్లు ఈ సందర్భంగా కార్పొరేటర్ వెల్లడించారు.

## కులీకుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా పేరెంట్స్ టీచర్ మీటింగ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బహదూర్పురా నెహ్రూ జూలాజికల్ పార్కు ఏదురుగానున్న కులీకుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఉదయం కళాశాల ఇన్ఛార్జీ ప్రిన్సిపాల్ ఎం. సైదులు ఆధ్వర్యంలో "పేరెంట్–టీచర్ మీట్ "కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 150 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేకంగా బయో మెట్రిక్ అటెన్డెన్స్ అమలు విధానం గురించి కళాశాల ఇన్ఛార్జీ,టీచర్లు వివరించారు. ప్రతి విద్యార్థిని,విద్యార్థులు తప్పని సరిగ్గా 75శాతం హాజరు శాతం ఉంచవల్సిన అవసరం ఎంతో ఉందని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సైదులు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో మొబైల్ను వినియోగించడంపట్ల కఠినంగా వ్యవహారిస్తున్నట్లు,కళాశాల ప్రాంగణంలో ఇష్టానుసారంగా మొబైల్ను వాడవద్దని, అత్యవసరమైతేనే మొబైల్ను వినియోగించాలని, కళాశాల ప్రాంగణంలో మొబైల్ వినియోగంపట్ల కఠినంగా వ్యవహారిస్తామని,విద్యార్థులు అధికంగా ఫలితాల మీద విశ్లేషణ జరపాలన్నారు. పేరెంట్–టీచర్ మీటింగ్కు విచ్చేసినందుకు వారందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# టిఎన్‌జివో హైదరాబాద్ జిల్లా డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ

● ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్కా ● తెలుగు లలితా కళాతోరణం ప్రాంగణాన్ని భారీగా తరలివచ్చిన ప్రభుత్వ ఉద్యోగులు -శ్రేయోభిషులు ● ఉద్యోగుల్లో సునామిని సృష్టించిన డైరీ అండ్ క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లలితా కళాతోరణం ఓపెన్ థియేటర్ ప్రాంగణంలో బుధవారం రాత్రి నిర్వహించిన టి.ఎన్.జి.వోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సేవా రత్న గ్రహీత,డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్)జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర డైరీ,క్యాలండర్ ఆవిష్కరణ సంబరాల కార్యక్రమం ఉద్యోగుల్లో అంబరాన్ని తాకింది. నాంపల్లి ప్రధాన రోడ్డునుంచి ప్రారంభం అయిన ఫ్లెక్సిల ఏర్పాట్లు పబ్లిక్ గార్డెన్ ప్రాంగణం అంతా ధగ ధగ మెరిసిపోయి,ఉద్యోగుల్లో సునామి వాతావరణాన్ని నింపింది. ఈ ఆవిష్కణ కార్యక్రమానికి జంట నగ రాలతోపాటు శివారు ప్రాంతాలు,తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలనుంచికూడ ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు. ఓపెన్ థియేటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ సభ వేదిక ఉద్యోగులను,ముఖ్య అతిథులను ఎంతో ఆకట్టు కుంది. సభ వేదికవద్దకు చేరుకున్న వారికి ఏలాంటి అసౌకర్యం కలుగకుండా జిల్లా యూనియన్ ప్రతినిధులు,యూనిట్ల ప్రతినిధులు తమవంతు పూర్తి దృష్టిని కేంద్రీకరించి తమవంతు సేవలు అందించారు. టపాసుల కాల్చివేతతో ఓపెన్ థియేటర్ బయటి ప్రాంగణం దద్దరిల్లిపోయింది.

**ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచిన ముఖ్య అతిథులు.....**

.టి.ఎన్.జి.వోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా నూతన సంవత్సరం డైరీ,క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర బి.సి. వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కా,తెలంగాణ ఉద్యమ నేత ప్రొ. కోదండరామ్,గౌరవనీయులు దైవాజ్ఞ శర్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అద్దంకి దయాకర్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషి, నిజాం అలీ, ఎం. అనిల్‌కు మార్ యాదవ్‌లు పాల్గొని ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. అదేవిధంగా కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్,అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వేంకట్,ఉపాధ్యక్షులు ఉమాదేవిరెడ్డి, కేంద్ర సంఘం నాయకులు కొండల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మహ్మద్ నజీర్,శైలజా,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,,మెదక్ అధ్యక్షులు నరేందర్,,సిద్దిపేట్ అధ్యక్షులు పరమేశ్వర్,జనగాం జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు రాజీవ్‌రెడ్డి,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జానీమి యా, హనుమకొండ కార్యదర్శి సోమయ్య,సిటీ అధ్యక్షులు కె.శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు ఖాదర్ బిన్ హాసన్, సీమాజీ,మాజీ జిల్లా సభ్యులు సిహెచ్.వెంకటేష్, జి.ప్రభాకర్,జానకిలు తదితరులు పాల్గొన్నారు. డైరీ అండ్ క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం హైదరాబాద్ జిల్లాలో పలు రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 15 మంది వ్యక్తులను గుర్తించి,వారిని ముఖ్య అతిథులచే ఘనంగా సత్కరింప చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. ఈ సంవత్సరం ఆట పోటీల్లో రన్నర్,వి న్నర్‌గా ఏన్నికైన ఉద్యోగులకు ప్రత్యేకంగా తయారు చేసిన షీల్డ్,మెమోంటోలను అందజేసి,విజేతలను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్. విక్రమ్‌కు మార్,అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కోశాధికారి జె. బాల్‌రాజ్,ఉపాధ్యక్షులు వరదరాజు, ఉమర్‌ఖాన్,సభ్యులు ఖాలీద్ అహ్మద్,వైదిక్ శాస్త్ర,బొలిగిద్ద శంకర్,శ్రీధర్ నాయుడు,సుజాత, గీతా,ముఖీం ఖురేషి,ఏ.పి. ఆర్.ఓ.సయ్యద్ జహంగీర్,మహ్మద్ వహీద్, యూనిట్ అధ్యక్షులు, కార ్యదర్శులు, ప్రాథమిక సభ్యులు, మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉద్యోగ మిత్రులందరికి ప్రింట్ అండ్ ఏలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, తెలుగు అకాడమీ సిబ్బందికి ,బ్రైట్ ఆడియో విజువల్ సిబ్బందికి జిల్లా యూనియన్ తరపున ప్రత్యేకంగా శిరస్సువంచి ధన్యవాదాలు తెలియజేస్తు న్నట్లు ఎస్.ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. చివరగా అందరికి భోజన సదుపాయంను సమకూ ర్చారు. డా.ఎస్.ముజీబ్ హుస్సేనీని అభినందనలతో ముంచెత్తిన ఉద్యోగ సంఘాల నేతలు,అభి మానులు. టి.ఎన్. జి.వోస్ యూనియన్ హైదరా బాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీని జంట నగరాల తోపాటు వివిధ జిల్లాలకు చెందిన యూని యన్ నేతలు,యూనిట్ల ప్రతినిధులు, అభిమానులు ప్రత్యేకంగా ముజీబ్‌హుస్సేనీని శాలువా పూల బోకే అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. హైదరా బాద్ జిల్లా యూనియన్ తరపున రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలండర్ కార్యక్రమాన్ని కనివినీ ఏరుగని రీతిలో నిర్వహించి అటు ప్రభుత్వ ఉద్యోగుల,ఇటు అభిమా నులు,శ్రేయో భిలాషులు, వివిధ పార్టీల నేతల ఆదర ణను డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ చూరగొన్నారు. సభ వేదిక ప్రాంగణం అంతా పూల బోకేలతో,పూల మాలలతో నిండిపోయింది

# చందానగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

చందానగర్,మేజర్ న్యూస్ : గుర్తు తెలియని వ్యక్తి మృూఎతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..చందానగర్ లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి (35) పడి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే ప్యాట్రోలింగ్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గ మధ్యలో మృూఎతి చెందాడు.దీంతో మృూఎతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు గుర్తు తెలియని వ్యక్తి గా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృూఎతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారి అదృశ్యం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః బయటకు వె ళ్లిన ఓరియల్ ఎస్టేట్ వ్యాపారి అదృశ్యయ్యారు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడలో గురువారం చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌ఓ కె సీతారాం తెలిపిన వివరాల ప్రకారం....దమ్మాయిగూడ మున్సిపల్‌లోని అయ్యప్ప కాలనికి చెందిన మంతపూరి శ్రీనివాస్‌గౌడ్ తన భార్య పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. 15 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటునన శ్రీనివాస్‌గౌడ్ ఈనెల 24వ తేదిన ఉదయం సమయంలో బయట పనిమీద వెళ్లుతున్నానని చెప్పి వెళ్లి ఒక రోజు గడిచిన ఇంటికి తిరిగి రాలేదు. దీంతో శ్రీనివాస్ గౌడ్‌కు తన భార్య శ్యామల పోన్ చేయగా కలవకపోగా బంధవులు, స్నేహితుల వద్ద వెతికిన ప్రయేజనం లేకపోయింది. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ..

# విద్యార్థిని పై దురుసు గా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

## సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి డిమాండ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్: రాజేందర్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయ భూములను హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థినిలపట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దుర్మార్గమని ప్రజాస్వామ్యవాదులు దీని ఖండించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి తెలిపారు . ఈ మేరకు గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.. ప్రభుత్వాలు మారిన పోలీసుల తీరు మారడం లేదని ఉద్యమకారుల పట్ల అత్యంత అమానుషమైన వైఖరిని, దురుసు ప్రవర్తనను చూపిస్తూ తమ ఆధిపత్యాన్ని చలాయించాలనుకుంటున్న పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ శిభిరానికి తరలివెళ్లిన బీజేఎంసీ కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 25) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ శిభిరానికి కమిటీ సభ్యులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ సాధించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు నవీన్‌కుమార్, అంకం శ్రీనివాస్,తలారి ప్రేమ్‌కుమార్, భోగాల శ్రీనివాస్, గంగాని హరికృష్ణ, కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METEROPOLITAN MEGISTRATE, RANGA REDDY DISTRICT, AT HAYATHNAGAR**

0.S No. 23 OF 2024

Between:
Mugudha Hymavathi and 4 others ...Plaintiffs
AND
The Tahsildhar Hayathnagar Mandal, R.R. District and others ...Defendants

NOTICE

To,
All Concerned,

This is bring to the notice of general public the above named plaintiffs have filed the suit against the defendants and all concerned for declaration of the plaintiffs as legal heirs of the deceased Mugdha Govindaiah Suresh Shetty @ Mugdha Suresh Shetty and as successors of the suit schedule properties on the file of VII Addl. Junior Civil Judge Court, R.R. District, at Hayathnagar. If any member/members of the general public have any objections or claims in respect of granting of legal heir certificate in favour of plaintiffs, they are required to appear either in person are through your advocate on 12.02.2024 at 10:30 am before the VII Junior Civil Judge Court at Hayathnagar, failing which the court shall be decided the matter in accordance with law.

**SCHEDULE PROPERTY**

All that piece and part of land admeasuring 400 Sq. yds or 334.44. mts comprised in plot no. 945 and 954 covered by the layout called Renuka Singapore Valley in Sy. Nos. 423, 424, 425, 426, 427, 432, 433, 434, 440,& 441, situated at Pasumamla Village & Grampanchayat, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District registration Sub-District Pedda Amberpet and bounded by: North: Plot No. 944 and 955, South: Plot No. 946 and 953, East : 50' feet wide Road, West: 30' feet wide Road

"By order of the Hon'ble court"
M/s **Sri M. Nageshwara Rao & Smt. P. Hymavathi,** Advocates, Flat No. 307, Sowdamini Apartments, Prabhath Nagar Colony, Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad, R.R. District T.S-500020 Ph: 9391030530, Counsel for Plaintiffs

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం : కోలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలకు పదును పెడుతున్నదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి ఎజెంట్ల సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపాలిటీ ,కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ నాయకులు, 8 జిహెచ్‌ఎంసి డివిజన్ ల నాయకులతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అద్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరై రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వివరించారు.



# భవాని కాలనీ శ్రీషిర్డీసాయిబాబా దేవాలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రేమావతిపేటలోని భవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ పంతులు గణేష్ జోషి సమక్షంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి,కాశీ విశ్వనాథ్, సాయి భక్త మండలి సభ్యులుకూడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పంతులు గణేష్ జోషి ప్రత్యేకంగా భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందజేసి,ఆశీర్వదించారు. అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం జరిగింది.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సెంట్రల్ పార్క్ ఫేస్ 2 కాలనీలో రూ. 1 కోటి రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు ను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , ఉప్పలపాటి శ్రీకాంత్,మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావులతో కలిసి గురువారం ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ తమ కాలనీలో రోడ్లు వేసిన శుభసందర్భంగా ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు కాలనీ వాసులు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి ,వుష్పగుచం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ అన్నారు. తెలియచేసారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి సకాలంలో పనులను పూర్తి చేయాలనీ అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్ ,రామకృాఎష్ణ రెడ్డి, వురం విష్ణు వర్దన్ రెడ్డి, గోపాల్ యాదవ్,సెంట్రల్ పార్క్ ఫేస్ 2 కాలనీ వాసులు రమణి, భాస్కర్ రెడ్డి ,రామకృాఎష్ణ, బాబు రావు ,బుపేశ్వర్ రావు , రాధ కృాఎష్ణ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన గుర్ల తిరుమల్లేష్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్ల తిరుమల్లేష్ గురువారం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకుంటాం

### నర్సారెడ్డి భూపతి రెడ్డి

దుందిగల్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకుంటామని నర్సారెడ్డి భూపతి రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా నిర్వహిస్తున్న బూత్ లెవెల్ కన్వీనర్ల శిక్షణా శిబిరానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి సారథ్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో నియోజకవర్గం నుండి వారు ఏర్పాటు చేసినటువంటి బస్సులలో పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.




## ఆర్‌యుపిపి కాలమానిని ఆవిష్కరించిన డిఈఓ



చార్మినార్, మేజర్ న్యూస్ : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ( ఆర్.యు.పి.పి) తెలంగాణ హైదరాబాద్ జిల్లా కాలమానిని గురువారం నాడు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిని రోహిణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు హమీద్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్. విజయ భాస్కర్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి, ఆర్.యు.పి.పి.హైదరాబాద్ జిల్లా నాయకులు ప్రభావతి, పద్మజా, విలాసవతి, భాస్కర్, రహ్మాని తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. ఎస్.విజయ భాస్కర్ 2022-23 పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ డబ్బులు రాలేదని అడిగితే ఫైనాన్స్ లో పెండింగ్ లో ఉన్నాయని డి.ఈ.ఓ. తెలిపారు.

## బీఎల్‌ఆర్ ట్రస్టు నిధులతో సిల్వర్ క్రెస్ట్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ



కాప్రా డివిజన్ పరిధిలోని 'జనప్రియ సిల్వర్ క్రెస్ట్' కాలనీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ యువ నాయకులు బైరి నవీన్ గౌడ్ గురువారం కాలనీ సంఘం నేతలతో కలిసి పర్యటించారు. కాలనీని ఏర్పాటు చేసిన జనప్రియ రియల్ ఎస్టేట్ సంస్థ అక్కడ కనీస మౌలిక సౌకర్యాలు అనేక అభివృాఎద్ధి పనులు పెండింగులో ఉన్నాయి. దీనితో కాలనీ వాసులు దశాబ్ద కాలంగా పడుతున్న ఇబ్బందులను పరిశీలించడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 1.50 కోట్లతో సిల్వర్ ట్రస్ట్' కాలనీలో రోడ్లు, విద్యుత్ స్తంభాలు, దీపాలు, వుట్ పాత్ లు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వారం రోజుల్లో కాలనీలో అభివృాఎద్ధి పనులను ప్రారంభిస్తున్నామని బైరి నవీన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రజిత, కార్యదర్శి విపణి, రాఖీ, కిరణ్ కుమార్, రాంగోపాల్, అంబేష్, స్వర్ణలత, దినేష్ పాల్గొన్నారు.

## నూతన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన అసదుద్దీన్ ఓవైసీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::యాఖుత్ వుర నియోజకవర్గం పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ లోని గవర్నమెంట్ ప్రెస్ కాలనీలో 54లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్ ని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాఖుత్ వుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి మరియు ఇతర కార్పొరేటర్లు స్థానికేయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## 13వ రోజు జోరుగా సాగుతున్న ఎమ్మెల్యే వివేకానంద కృతజ్ఞత యాత్ర





జగద్గిరిగుట్ట మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీ, సంజయ్ వురి కాలనీ, జగద్గిరి నగర్, బీరప్ప నగర్ నందు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద చేపట్టిన కృాఎతజ్ఞత యాత్ర గురువారం 13వ రోజు జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంతటి అఖండ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపేందుకే ఈ కృాఎతజ్ఞత యాత్ర చేపట్టానన్నారు. మీరు అందించిన ఇంతటి ఘన విజయంతో రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కే.జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు కృాఎష్ణ గౌడ్, మల్లేష్ గౌడ్, సయ్యద్ రషీద్, కృాఎష్ణ గౌడ్, బాబు గౌడ్, బొగ్గుల సురేష్, మజ్జి శ్రీనివాస్, ఆజం, సాజిద్, శ్రీనివాస్ గౌడ్, పాపిరెడ్డి, దాసు, జగన్ ముదిరాజ్, జి.బిక్షపతి, సంతోష్, అప్పల శ్రీను, బసవేశ్వర్, చందు, సుజాత, శంకర్, బాలు, సంపత్ రెడ్డి, కిట్టు, దేవమ్మ బస్తి, సంజయ్ వురి కాలనీ, జగద్గిరి నగర్, బీరప్ప నగర్ ప్రజలు పాల్గొన్నారు.

# హైటెక్స్‌లో మార్చి 8 నుండి క్రెడాయ్ ప్రాపర్టీ షో



బంజారాహిల్స్ మేజర్ న్యూస్ : దేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ల అత్యున్నత సంస్థ అయిన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా, 13వ ఎడిషన్ క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ను హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో 2024 మార్చి 8 మరియు 10 మధ్య నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్, రియల్ ఎస్టేట్ మార్కెట్లో స్థిరమైన పెరుగుదలను కనబరుస్తోంది. ప్రాపర్టీ ధరలు పెరుగుతున్నప్పటికీ, నగరం గృహ కొనుగోలుదారులను ఆకర్షిస్తూనే ఉంది, నవంబర్ 2023లో నివేదించబడిన ఆస్తి లావాదేవీలలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. మునుపటి సంవత్సరంతో పోల్చితే నవంబర్ 2023లో ప్రాపర్టీ డీల్లలో 25% పెరుగుదల ఉంది. ఇది హైదరాబాద్లో సొంత ఇంటిని కలిగి ఉండాలనే వ్యక్తుల బలమైన ఆసక్తిని సూచిస్తుంది. ఈ కాలంలో 6,268 ఆస్తి ఒప్పందాలు జరిగాయి, ఇది గణనీయమైన స్టాంప్ డ్యూటీ ఆదాయానికి తోడ్పడింది. ఈ ఆస్తుల మొత్తం విలువ ఆకట్టుకునే రీతిలో రూ. 3.741 కోట్లు కు చేరుకుంది, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే విలువలో గణనీయమైన రీతిలో 29% వృద్ధిని చూపుతోంది. ముఖ్యంగా, సౌకర్యాలు, భద్రత మరియు పెట్టుబడిపై ఆశాజనకమైన రాబడితో కూడిన విలాసవంతమైన జీవనశైలి కోరికను ప్రతిబింబిస్తూ, ఖరీదైన గృహాలను ఎంచుకుంటున్న వ్యక్తుల యొక్క ఆశ్చర్యకరమైన ధోరణి ఇక్కడ ఉంది. ప్రీమియం గృహాల వైపు ఈ మార్పు ఆర్థిక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ నగరం యొక్క స్థిరత్వం ను నొక్కి చెబుతుంది. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో యొక్క 13వ ఎడిషన్ ఇంటి కొనుగోలుదారులకు నగరంలో అత్యంత ప్రసిద్ధి చెందిన బిల్డర్ల నుండి అత్యుత్తమ ప్రాజెక్టను ఒకే చోట చూడడానికి గొప్ప అవకాశాన్ని అందిస్తుంది గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, కోకాపేట్, పుప్పాలగూడ, నార్సింగి, తెల్లాపూర్, కొంపల్లి, శామీర్పేట్ వంటి కొన్ని సూక్ష్మ మార్కెట్లు గణనీయమైన వృద్ధిని సాధిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ దేశంలోని రియల్ ఎస్టేట్ పెట్టుబడులలో అత్యుత్తమ లను అందిస్తోంది. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2024 నగరంలోని ఉత్తమ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టను ఒకే చోట చూసే అవకాశం అందించటం తో పాటుగా తాము కోరుకున్న ప్రాపర్టీ ని పొందటం లో ప్రజలకు సహాయ పడుతుంది. ఇది సబ్సే బెహతర్ ఘర్ ఖరీద్నే కా మౌకా, సబ్సే బడే డీల్స్ పానే కా మౌకా, సబ్సే జ్యాదా బిల్డర్స్ సే మిల్నే కా మౌకా అందిస్తుంది. కాబట్టి హైదరాబాదులో ఇల్లు కొనుగోలు చేయడానికి ఉత్తమమైన 'మౌకా'ని పొందాలని గృహ కొనుగోలుదారులందరికీ ఇది పిలుపు అని అన్నారు. ఈ కార్యక్రమంలో . జైదీప్ రెడ్డి – ప్రెసిడెంట్ ఎలెక్ట్, బి. జగన్నాథరావు – జనరల్ సెక్రటరీ,, కొత్తపల్లి రాంబాబు – ప్రాపర్టీ షో కన్వీనర్ ఉపాధ్యక్షులు – బి ప్రదీప్ రెడ్డి, సి జి మురళీ మోహన్, ఎం శ్రీకాంత్ , కోశాధికారి – మనోజ్ కుమార్ అగర్వాల్ , సంయుక్త కార్యదర్శులు , జి. నితీష్ రెడ్డి మరియు క్రాంతి కిరణ్ రెడ్డి తో పాటు ప్రాపర్టీ షోకు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కో–కన్వీనర్లు ఎం శ్రీరామ్ , ఎస్ వంశీధర్ రెడ్డి, క్రెడాయ్ యూత్ వింగ్ (సివైడబ్ల్యు) కోఆర్డినేటర్ ఎం. అరవింద్, ఆనందరావు, పవీన్, సెక్రటరీ సివైడబ్ల్యు మరియు ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## కార్పొరేటర్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :అగ్రికల్చర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కాలనీవాసులకు భరోసా కల్పించారు. అగ్రికల్చర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు ,కోశాధికారి జితేందర్ రెడ్డి తో పాటు కాలనీ సభ్యులు పలువురు గురువారం స్థానిక కార్పొరేటర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలు తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలోని ఏ కాలనీలో సమస్యలు ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,నాగేశ్వరరావు, జానకిరామ్ నాయక్, మరియు అగ్రికల్చర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ సమాచారం ఏర్పాటు చేయాలి

## నాణ్యత ప్రమాణాలు పాటించని కాంటాక్ట్ లపై చర్యలు చేయబట్టాలి : కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రజా సమస్యలపై చర్చించడానికి వెంటనే జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం తిరిగి ఏర్పాటు చేయాలని చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎస్.ఎన్.డి.పి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా పనులు జరువుతూ కాంట్రాక్టర్ పై అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కి వినతిపత్రం గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం 6 నెలలకు జరగాల్సిన కౌన్సిల్ సమావేశం ప్రతిసారి అర్ధాంతరంగా నిలిపివేస్తూ కౌన్సిల్ సమావేశం ఏదో తూతూ మంత్రంగా నాలుగైదు గంటలు నిర్వహిస్తే హైదరాబాద్ నగర ప్రజల సమస్యలను పరిష్కరించలేమన్నారు.రాబోయే వర్షాకాలం దృష్ట్య ప్రజల సమస్యలపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని త్వరలోనే ఎన్నికల కోడ్ రానుందని,అంత లోపల జనరల్ బాడీ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలపై చర్చించాలని, డివిజన్ వారీగా అభివృద్ధి నిధులను కేటాయించాలని, జోనల్ మీటింగ్ లు జరపాలను కోరడం జరిగినది.ఎస్.ఎన్.డి.పి పనుల్లో భాగంగా చంపాపేట్ డివిజన్ పరిధిలో వంగ శంకరమ్మ గార్డెన్స్ నుండి వెంకటేశ్వర హాస్పిటల్ మరియు సింగిరెడ్డి శివారెడ్డి గార్డెన్స్ నుండి ఎం.ఆర్.ఆర్.కాలనీ వరకు జరుగుతున్న ఎస్.ఎన్.డి.పి పనులు నత్తనడకన సాగడం కాకుండా నాణ్యత లోపాలు ఉన్నాయని కార్పొరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారు .పొడవు వెడల్పు ఇష్టానుసారంగా తొవ్వుతూ సీవరేజ్ లైన్లు, కేబుల్స్ లైన్స్ మరియు త్రాగునీటి పైప్లైన్ లను ధ్వంసం అవుతున్న మరమ్మతులు చేయకుండా వదిలేస్తున్నారు నాలకు ఇరువైపులా రోడ్డు ను కూడా వెంటనే వెయ్యాలి చుట్టుపక్కల



కాలనీవాసులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పనుల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రక్షణ చర్యలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ జోనల్ లెవెల్ లో సమావేశాలు వెంటనే ఏర్పాటు చేస్తానని అధికారులపై కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.సాధ్యమైనంత త్వరలో జనరల్ బాడీ కూడా ఏర్పాటు చేస్తామంటూ తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, రవి చారి, సురేఖ, శ్రవణ్, చేతన, రాజ్యలక్ష్మి మరియు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న ప్రమోద్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీ సమాజశాస్త్ర విభాగం నుంచి కొత్తూరు ప్రమోద్ కుమార్ డాక్టరేట్ సాధించారు. డాక్టర్ పరాంకుశం వెంకట రమణ, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గారి పర్యవేక్షణలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల అభివృద్ధిలో విద్యా పథకాల ప్రభావం (స్పెషల్ రిఫరెన్స్ వరంగల్) అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి కొత్తూరు ప్రమోద్ కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రకటించింది. ప్రమోద్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూనే తన పరిశోధనను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందిచారు.

### తప్పిపోయిన మనిషి 'కనిపిస్తే చెప్పవూ?!' కవితా సంపుటి ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్ న్యూస్ః తెలుగు విశ్వవిద్యాలయం కీర్తిపురస్కార గ్రహీత ,కాలమిస్టు ఝాన్సీ కేవీ కుమారి రచించిన 'కనిపిస్తే చెప్పవూ?!' కవితాసంపుటి ఆవిష్కరణ రవీంద్రభారతిలో జరిగింది. ప్రొఫెసర్ డా. కొలకలూరి ఇనాక్,జస్టిస్ డా. జి.చంద్రయ్య, అంగళకుర్తి విద్యా సాగర్ , కూచిపూడి బాబురావు, డా. వీవీర త్నాకర్, ప్రొ.డా.దార్ల వెంక టేశ్వరరావు అతిథులుగా హాజరయ్యారు. సినారె కళాపీఠం అధ్యక్షుఉ మల్లెకెడి రాములు (ఆర్టీసీ)పాల్గొన్నారు. మహాకవి సినారెకు ఈ పుస్తకాన్ని రచయిత్రి అంకితమిచ్చారు. రచయిత్రి కవితాప్రతిభను అతిథులు కీర్తించారు. యేసుక్రీస్తును కేంద్రంగా తీసుకుని విశ్వశాంతిని ప్రబోధించే కవితల సంపుటిగా ఈ పుస్తకాన్ని తీసుకువచ్చిన్నట్లు రచయిత్రి ఝాన్సీ కేవీ కుమారి పేర్కొన్నారు.సమకాలీన భారత సమాజంలో మరుగైపోతున్న మానవీయ విలువలగూర్చిఅన్వేషిస్తూ రచయిత్రి రాసిన ఈ కవిత్వం ఆదర్శ సమాజనిర్మాణానికిపునాదులు వేస్తుందని డా.జీవీరత్నాకర్ పేర్కొన్నారు.రచయిత్రి తీయని గొంతు పలికినప్రేమ మాధుర్యమే ఈ కవిత్వమని డా.దార్ల వెంకటేశ్వరరావు అన్నారు.అంతర్జాతీయ సాహితీప్రపంచం ప్రశంసలు అందుకున్న కవయిత్రిని ఆయన అభినందించారు.సమాజంలోని అన్ని అసమానతలు ,అన్యాయాలు నిర్మూలమై 'భారతీయులంతా ఒక్కటే'అన్న ఏకాత్మ విశ్వరూపం దాల్చేశుభోదయం కావాలని ర చయిత్రి ఝాన్సీ కేవీకుమారి తన ఆదర్శంగా ఈ సందర్భంగాపేర్కొన్నారు.క్రిస్టియన్ రైటర్స్ పోయెట్స్ అసోసియేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.డా.నల్లూరి బాబూరావు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# నేడు గన్ ఫౌండ్రీ బస్తీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



## గన్ ఫౌండ్రి యువసేన అధ్యక్షులు భీశ్వ ఓం ప్రకాష్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :గత 25 సంవత్సరాలుగా గన్ ఫౌండ్రీ బస్తీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా గన్ ఫౌండ్రీ యువసేన ఆధ్వర్యంలో జరువుతున్నామని, యువసేన స్థాపించి 25 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను శుక్రవారం సాయంత్రం వివిధ రంగాలకు చెందిన ముఖ్య అతిథుల సమక్షంలో జరిపేందుకు సన్నద్ధమయ్యామని గన్ ఫౌండ్రి యువసేన అధ్యక్షులు భీశ్వ ఓం ప్రకాష్ పేర్కొన్నారు.ఈ వేడుకల్లో యువసేన ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా చిన్నారులకు వివిధ రకాల ఇండోర్, అవుట్డోర్ ఆటల పోటీలు నిర్వహించామని అన్నారు. ముగింపు వేడుకల్లో చిన్నారులతో సాంస్కృతిక నృత్యాలు, పాటలు, డాన్సులు ప్రదర్శించనున్నామని అన్నారు. ఈ వేడుకల్లో తాము నిర్వహించిన ఆటపాటల్లో గెలిచిన చిన్నారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నామన్నారు. ఈ వేడుకల్లో ప్రత్యేకంగా రామ మందిరం కర సేవలో పాల్గొన్న మహనీయులను సత్కరించనున్నామని చెప్పారు. గణతంత్ర వేడుకలను పండగల నిర్వహిస్తున్న తాము.. ఎంతో మంది చిన్నారులు ఈ 25 ఏళ్లలో ఈ వేదికను ఉపయోగించుకొని తమ రంగాల్లో నిష్ణాతులుగా ఎదిగేందుకు దోహద పడిందని సగర్వంగా తెలిపారు. ఈ 25 సంవత్సరాల్లో తనకు చేదోడు వాదోడుగా నిలిచిన బస్తీలోని మిత్రులు పెద్దలను కూడా ఈ సందర్భంగా సత్కరిస్తున్నానని చెప్పారు. కనుక తాము జరిపే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు, యువకులు, పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని ఓం ప్రకాష్ కోరారు.

# ఎరుకల అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

## టివైజిహెచ్ ఐపిఎస్ఎస్ అధ్యక్షులు కోనేరు సాయికుమార్ డిమాండ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ /ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజన తెగలో ఉన్నటువంటి ఎరుకల జాతి అభివృాఎద్ధి కి కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గి హామీ ఇచ్చాడని అన్నారు. ఈ హామీ మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎరుకల జాతి అభివృాఎద్ధి కోసం కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎరుకల హక్కుల ఐక్య పోరాట సాధన సమితి ( టి వై జి హెచ్ ఐ పి ఎస్ ఎస్) అధ్యక్షులు కోనేరు సాయికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జిఏ సాయిలు తో కలిసి మాట్లాడారు. గత బిఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాల పాటు



ఎరుకల జాతి ఎటువంటి అభివృాఎద్ధికి నోచుకోలేదని చెప్పారు. అసెంబ్లీ ఎలక్షన్లకు ముందు కంటి తుడువు చర్యగా ప్రతి మండలానికి పందుల సొసైటీల ఏర్పాటుతో, 30 లక్షలు మంజూరు చేసి రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తున్నట్లు మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడించారన్నారు. దీనిపై ఆనాడు మంత్రులను, అధికారులను నిలదీయగా.. ఎలక్షన్ కోడ్ అనంతరం, నిధులు విడుదల చేస్తామని, ప్రస్తుత ఎన్నికల్లో ఓట్లు వేసి బిఆర్ఎస్ ను గెలిపించాలని సూచించారు. కానీ ఆ పథకాన్ని తాము నమ్మలేదని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించామని అన్నారు. కనుక మల్లికార్జున కార్గే హామీ మేరకు ఎరుకల జాతి అభివృాఎద్ధి కొరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో తాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఎత్తున కలిసి వినతి పత్రం అందజేయనున్నామని కోనేరు సాయికుమార్ పేర్కొన్నారు.

# క్యాట్ ఫలితాల్లో శ్రీ చైతన్య వనస్థలిపురం బ్రాంచ్ ప్రభంజనం

## విద్యార్థులను అభినందించిన ఎ.జి.యం సతీష్, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశ వ్యాప్తంగా జరిగిన క్యాట్ ఒలంపియాడ్ రెండవ లెవల్ పరీక్షలో శ్రీ చైతన్య వనస్థలిపురం బ్రాంచ్ విద్యార్దులు పాల్గొని ప్రభంజనం సాధించారని శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జి.యం టి. సతీష్ తెలిపారు. క్యాట్ ఒలంపియాడ్ వారు ఇటీవల 6వ తరగతి నుండి పదవ తరగతి విద్యార్దులకు పరీక్షలు నిర్వహించగా శ్రీ చైతన్య వనస్థలిపురం బ్రాంచ్ విద్యార్దులు పాల్గొని అత్యంత మేధాశక్తి ప్రదర్శించి క్యాష్ ప్రైజులు, మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్‌లను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తెలిపారు. పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించగా ఏ.జి.యం సీతీష్, ఆర్.ఐ వెంకట్‌రెడ్డి, అకడమిక్ కో – ఆర్డినేటర్ జితేందర్, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, డీన్ మహేష్, సి. బ్యాచ్ ఇన్‌చార్జ్ యాదగిరిరావు, ఏ.ఓ మల్లేష్, ఒలంపియాడ్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులతో పాల్గొని ప్రతిభ సాధించిన విద్యార్దులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడంలో శ్రీ చైతన్య ముందుంటుందన్నారు. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్దులను ఉత్తములుగా తీర్చి దిద్దడంలో శ్రీ చైతన్య ఆధ్యాపక బృందం, మేనేజ్‌మెంట్ ప్రత్యేక చొరవ తీసుకుంటుందని తెలిపారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డిని కలిసిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, : కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డిని కెపిహెచ్బీ కాలనీ బాలాజీ ఎన్క్లేవ్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా విజయ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కలిశారు.అనంతరం శేరి సతీష్ రెడ్డి కార్మికుల కష్టసుఖాలు తెలుసుకున్నారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు కొన్ని సమస్యలు ఉన్నాయని నిర్మాణ సమయంలో కార్మికులు ప్రాణాలు కోల్పోతే వారిని పట్టించుకునే వారే లేరని సమస్యలను ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలు తీర్చాలని సతీష్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృాఎష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కే రవి, ఉపాధ్యక్షుడు యన్ శ్రీను, ఉపాధ్యక్షుడు బి బాలాజీ, సెక్రటరీ కే పరశురాం, జాయింట్ సెక్రటరీ కే ఆది బాబు, కే శేఖర్, కోశాధికారి జి



గోపి, ఏ దుర్గారావు, కే వెంకటేశ్వరరావు, జి అనిల్, వై మోహన్, యస్ వెంకటేశ్వర్లు,పి కుమార్, బి శంకర్, తో పాటు భవన కార్మికులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

## శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : స్థానికంగా చేపట్టే పలు అభివృాఎద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ లోని 26వ వార్డు కేవిఆర్ వ్యాలీలో రూ.52 లక్షల వ్యయంతో నూతనంగా



నిర్మిస్తున్న సీసి రోడ్డు నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృాఎద్ధికి ఎల్లవేలలా కృాఎషి చేస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పని చేస్తామన్నారు. అనంతరం వార్డులోని ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ జీతయ్య, ఎక్స్ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, నాయకులు ఇంద్రసేనా, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15న ఒక రోజు ఆటోల బంద్

- ఇందిరా పార్కు నుండి అసెంబ్లీ వరకు పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్ల ర్యాలీ
- షేక్ హ్యాండ్ తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మహిళకు ఉచిత బస్సు ప్రయాణం మోటారు వాహనాల చట్టం ప్రకారం పూర్తిగా వ్యతిరేకం అని, దీనికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 15న తెలంగాణ రాష్ట్రంలో ఒక రోజు ఆటో బంద్ నిర్వహించి, అదేరోజు ఇందిరా పార్కు నుండి అసెంబ్లీ వరకు పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్ల ర్యాలీ చెపడతామని షేక్ హ్యాండ్ తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల అసలు డిమాండ్ సంపూర్ణ మధ్యపాన నిషేధం, ఉచిత బస్సు ప్రయాణం అయితే కానేకాదని అన్నారు. ఇది ఆటోడ్రైవర్లకు కొత్త ప్రభుత్వం చేసిన నమ్మక ద్రోహం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళల దృాఎష్టి మళ్లించడానికి వారి అసలు డిమాండ్ ప్రక్కన పెట్టి ఉచిత బస్సు ప్రయాణాన్ని తెరపైకి తెచ్చిందని మండిపడ్డారు. ఉచిత బస్సు ప్రయాణం రద్దు అయ్యే వరకు ఆటోడ్రైవర్లు పోరాడుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీంతో బాటు ఆటోమీటర్ చార్జిలు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా పెంచాలన్నారు. ఆటో డ్రైవర్ల డిమాండ్ పై సిఎం ఇంతవరకు ఏలాంటి చొరవ తీసుకోలేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అములు చేయడంతో మేము కాంగ్రెస్ పార్టికి తమ యూనియన్ దూరం అయ్యిందని అన్నారు. రవాణ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ కూడ ఆటోమీటర్ చార్జిలు పొరుగు రాష్ట్రాలతో సమానంగా పెంచాలనే డిమాండ్ పై అయోమయంలో ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు లక్ష్మి నర్సయ్య, శేఖ్ అహ్మద్ మాము, అజీముద్దీన్, మహ్మద్ దస్తగీర్ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చేయూత -డా.పద్మావతి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః పద్మావతి ఇనిస్టిట్యూట్ ఫర్ డిసెబుల్డ్ అధ్యక్షురాలు డాక్టర్. పద్మావతి(3జాతీయ అవార్డుల గ్రహీత,కళాకారిణి)సంస్థ 25వ వార్షికోత్సవాన్నిపురస్కరించుకుని 5మంది నిరుద్యోగ దివ్యాంగులకు చిరువ్యాపారాలు చేసుకునేందుకు 5ఇనుప డబ్బాలు (డబ్బాకొట్లు) చేయించి బహుకరించారు.మునగనూర్ హయత్‌నగర్‌లో ఈ షాపులను ప్రదానం చేసినట్లు పద్మావతి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్టు వారి సహకారంతో ఈ సహాయంఅందిం చామన్నారు. అనిత(మున˘గనూరు), రవి(ఉప్పల్),రమణమ్మ(హయత్‌నగర్),రాంచందర్(వీరన్నగుట్ట),జాంగీర్‌ఖాన్(హిమాయత్‌నగర్)లకు ఈ సహకారం అందుకున్నవారిలో ఉన్నారు.పి. క్రిష్ణాది శేషు(ఫిల్మ్‌సెన్సార్‌బోర్డు మెంబర్)మాట్లాడుతూ డా.పద్మావతి చేస్తున్నస మాజసేవను అభినందించారు.దివ్యాంగులకు చేయూతనిచ్చిన లక్ష్మీనారాయణ ట్రస్టుకు డా.పద్మావతి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



ఫుట్‌పాత్‌ల నిర్మాణంః రూ.41లక్షల బడ్జెట్ తో జరుగుతున్న ఫుట్‌పాత్ క్రమబద్దీకరణ పనులు ,కొత్త ఫుట్‌పాత్ నిర్మాణపనులను గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావనీవినయ్‌కుమార్ పర్యవేక్షించారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# నివాస ప్రాంతాల్లో హాస్టళ్లకు అనుమతులు ఇవ్వ వద్దు

## వనస్థలి హిల్స్ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు మల్‌రెడ్డి యాదిరెడ్డి, కంచి కృష్ణమోహన్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కాలనీలో జనవాసాల మధ్య ఉన్న భవనాలు, ఇళ్లను హాస్టళ్లు, మెకానిక్ షెడ్‌ల ఏర్పాటుకు అద్దెకు ఇవ్వరాదని వనస్థలి హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్‌రెడ్డి యాదిరెడ్డి, కంచి కృష్ణమోహన్‌లు సూచించారు. హాస్టళ్లు, మెకానిక్ షెడ్లకు అద్దెకు ఇవ్వడం వల్ల కాలనీలో డ్రైనేజీ సమస్యలు, పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వారు తెలిపారు. బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాలనీలలో నిర్మితమవుతున్న కొన్ని భవనాలను భవన యజమానులు హాస్టళ్ల నిర్వహణకు అద్దెకు ఇవ్వడానికి చూస్తున్నారని జన వాసాల మధ్య ఉన్న భవనాలను హాస్టళ్ల నిర్వహణకు అద్దెకు ఇవ్వకుండా చూడాలని సంభందిత అధికారులను కోరారు. కేవలం కమర్షియల్ భవనాలను అద్దెకు ఇస్తే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, జనవాసాల మధ్య రెసిడెన్సియల్ భవనాలు అద్దెకు ఇస్తే సహించేది లేదని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు మల్‌రెడ్డి యాదిరెడ్డి, కంచి కృష్ణమోహన్‌లు పేర్కొన్నారు. జాతి రహదారికి పక్కనే కాలనీ ఉండడం జనవాసాల మధ్య ఉన్న కొన్ని స్థలాల్లో ఇప్పటికే మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేయడం వల్ల శబ్ద, వాయు కాలుష్యం ఏర్పడుతుందని వీటి ద్వారా కాలనీ వాసలు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. స్థల యజమానులు, భవన యజమానులు ఆలోచించి కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగకుండా అద్దెకు ఇచ్చే విషయంలో ఆలోచించాలని వారు కోరారు.

# ప్రముఖ విద్యావేత్త యం.యం షరీఫ్‌కు జీవిత సాఫల్య పురస్కారం

## అభినందనలు తెలిపిన ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకృష్ణవేణి టాలెంట్ స్కూల్స్, రెయిన్‌బో స్కూల్స్ చైర్మన్ ప్రతిష్టాత్మక విద్యా రంగంలో జీవిత సాఫల్య పురస్కారాన్ని ( లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఇన్ ఎడ్యుకేషన్ ) అందుకున్నారు. ఇటీవల జనవరి 20 న దుబాయ్‌లో జరిగిన మిడిల్ ఈస్ట్ ఏషియా లీడర్‌షిప్ అవార్డ్‌ల కార్యక్రమంలో కృష్ణవేణి, రెయిన్‌బో విద్యా సంస్థల చైర్మన్ ప్రముఖ విద్యా వేత్త యం. యం. షరీఫ్ కు విశిష్ట సేవలకు గుర్తింపుగా విద్యా రంగంలో జీవిత సాఫల్య పురస్కారం తో గౌరవించారు. విద్యా రంగానికి, విద్యాలోకానికి సుమారు మూడు దశాబ్దాలకు పైగా ఆయన చేస్తున్న కృషికి, దూరదృష్టికి, అంకిత భావానికి ఈ అవార్డు నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, విద్యార్దులు తల్లిదండ్రులు,



ఉపాధ్యాయులు ఆకాంక్షిస్తు షరీఫ్‌కు అభినందనలు తెలియజేశారు. ఆయన సాధించిన పురస్కారానికి మిత్రులు, సహచరులు, విద్యా రంగంలోని ప్రముఖులు పలువురు హృదయపూర్వక అభినందనలు తెలుపుతు భవిష్యత్తులో విద్యా రంగానికి సేవ చేసేందుకు ఈ పురస్కారం మరింత స్పూర్తిని ఇవ్వాలని కోరారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతా


- శివారు కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
- యు.జి.డి పనుల పర్యవేక్షణలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అందులో భాగంగా నిత్యం ప్రజల్లో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని శివారు కాలనీలలో ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయలు కల్పించేందుకు ముందుకు సాగుతున్నానని తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వైస్ ప్రసిడెంట్ రవీందర్‌గుప్తా, జాయింట్‌సెక్రటరీ మధు, రమేష్, కార్యవర్గ సభ్యులు మనోహర్, బిక్షమయ్య, కాలనీ సభ్యులు లక్ష్మీపతి, శేఖర్, అంజిరెడ్డి, యాదిరెడ్డి, బాలకృష్ణ, పద్మ, వాణి, రుక్మిణి, కృష్ణకుమారి, కుమారి, డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీకేవీ కుమారి సందేశం మానవీయ సమాజం!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఝాన్సీ కేవీ కుమారి జీవితంపై స్పష్టమైన వైఖరితో, ఎక్కడూ అయోమయం లేకుండా సత్యాలను నిఖార్సుగా తన కవిత్వంలో ఎంతో ఆవేశంతో చెప్పారు. తన భావాలను సుదీర్ఘంగా వివరిస్తూ దీర్ఘకవితలు రాసారు. ఇప్పటివరకు ఆమె 12పుస్తకాలను ప్రచురించారు. 9పుస్తకాలు ప్రచురణకు సిద్దంగా ఉన్నాయి.4వ కవితాసంకలనం–'కనిపిస్తే చెప్పవూ' (2023).హైదరాబాద్ ఆకాశవాణిలో 36యేళ్ళు సేవలు అందించారు.తాజా ఈ కవితాసంకలనంలో ఆమె కవిత్వం ఇలాసాగుతుంది... 'ఒక్కసారి కాంతితో కరచాలనం చేసి/వెలుగుతో సంధి కుదుర్చుకుంటే/ఇక ఎప్పటికీ..మన ముందూ ..వెనకా..కాంతికిరణాలసమూహాలే!నింగికెగిసిన స్వేచ్ఛా బావుటాలే!'(పేజీ40) ..అంటూ గతం కంటే వర్తమానంలో మంచి జరగాలని కవయిత్రి ఆశిస్తుంది.'తండ్రీ నీ మరణం మా గుండెను కదిలించాలి./నీ రుధిరం మాలో ప్రవహి ంచాలి/అప్పుడే మాకు నవోదయ నవజీవనం/మా ఎదలలో మా చుట్టూ /ప్రేమ దివ్వెల మహాప్రజ్వలనం ...!!'(పే 51)..అంటూ క్రీస్తుపునరుత్థాన పర్వదినం రోజున దైవాన్ని కవయిత్రిఝాన్సీ కేవీ కుమారి ప్రార్ధిస్తుంది.' ఎండనకా సినుకనకా రేయనకా జామనకా ఆకలనకా జొరమనకా గా సూరీడుతో పోటీపడ్తూ గా మట్టిని మాణిక్యాలు జేత్తుౘే మన్నుని బువ్వగా మారుత్తుౘే గాళ్ళు నిఖార్సైన మనుసులన్నా'(పేజీ 59)..అంటూ అన్నాహజారే ఉద్యమానికి మద్దతు ఇచ్చేవాళ్ళు ఈ ఉద్యమాన్ని తమ స్వార్థప్రయోజనాలకే వినియోగిస్తారనే ప్రమాదాన్ని కవయిత్రి ఆవేశంతో ఆవేదన చెందారు."నాన్నా నేనాడపిల్లనే ..ఈడ తల్లినే..నీ నీడలా వెన్నంటే జాబిలినే..అమావాస్య బ్రతుకులకు చ ల్లని వెన్నలనే(పే104).. ఈ కవితలో ఆడపిల్ల ప్రాముఖ్యతను కవయిత్రి వివరించారు. 'మా ఉనికికే పునాది నీవే తండ్రి..నువ్వుంటే అంతటా ప్రేమ




వెలుగులే. .అప్పుడే తండ్రీ నీ రాజ్యం ఇలలో ఆవిష్కార మవుతు ంది.. కాలం క్షణం క్షణం పులకించి నేలంతా శాంతి ..సంతృప్తి ..గుభాళి స్తాయి. .ఈనవ వర్షంలో నీ రాజ్యం వచ్చును గాక స్వామి..' (పే159). .అంటూ క్రీస్తు రాజ్యం రావాలని కవ యిత్రి ఆకాంక్షిస్తుంది. దీర్ఘకా లం బాధ్యతాయు తమైన ప్రభుత్వ ఉద్యోగం, క్రీస్తు ఆత్మగా సాగిన జీవితం. .కవయిత్రిలో గొప్పతా త్విక మైన స్పష్టమైన జీవితాదార్శం ఉదయించి ంది.ఇదే కవిత్వంగా ప్రవహించింది. 42కవితలతో 'కనిపిస్తే ,చెప్పవూ..?!'కవితాసంకలనంతో మానవీ య సమాజాన్న,మనిషిని కవయిత్రి ఝాన్సీకేవీ స్వప్నిస్తున్నారు.ఆమె ఆదర్శం నిజమవ డానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి!' ఝాన్సీకేవీ కుమారి సందేశం మానవీయ సమాజం!'–అనేది అక్షర సత్యం!

## మలేరియా కార్మికుడు మృతి

# ఆర్థిక సహాయం అందజేత



కాప్రా సర్కిల్ పరిధిలోని అర్బన్ మలేరియా యూనిట్ విభాగంలోని ఫాగింగ్ యూనిట్ లో విధులు నిర్వహిస్తున్న డేవిడ్ గత కొంతకాలంగా అనారోగ్య తో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో బుధవారం ఆయనమరణించారు. విషయం తెలుసుకున్న ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఊదరి గోపాల్,ఆదేశాల మేరకు మృుతుడి కుటుంబ సభ్యులకు అంతక్రియల నిమిత్తం పదివేలతో పాటు కాంట్రాక్టర్ ప్రభాకర్ పదివేల రూపాయలు మొత్తం 20 వేల రూపాయలను ఎంటమాలజీ సర్కిల్ ఏఈ రమేష్, అధ్యక్షుడు మల్లేష్ సూచన మేరకు గ్రేటర్ హైదరాబాద్ ఎంటమాలజీ జనరల్ సెక్రెటరీ పరమేష్,మృుతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.



### అభినందనలు

ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొ.కోదండరామ్‌ను ప్రముఖ సినీడైరెక్టర్ సూరోజు మంజుల అభినందించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకభూమిక వహించిన ప్రొ.కోదండరామ్‌కు రాజకీయపదవి దక్కడం హర్షించదగ్గపరిణామమన్నారు. సుదీర్ఘ ఎదురుచూపుకు సముచితగౌరవం అందిందని,ప్రొ.కోదండరామ్ మరిన్ని విజయాలు ,పదవులు సాధించాలని ఆమె ఆకాంక్షించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయురాలిగా ఉన్న తాను ప్రొ.కోదండరామ్ మార్గదర్శకత్వంలో ఉద్యమం కార్యాచరణలో పాల్గొనడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

# సీసీఎల్ విద్యార్థికి సత్కారం



మంత్రి సీతక్క జీవితచరిత్ర,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి జీవితచరిత్ర వీడియోలను బచ్చలకూరసురేశ్(సిటీసెంట్రల్ లైబ్రరీ–సీసీఎల్ విద్యార్థి, చిక్కడపల్లి) ఇటీవల రూపొందించి ఆవిష్కరించాడు. రవీంద్రభారతిలో ఓటరు దినోత్సవంలో సావిత్రీబాయిపూలే ఫౌండేషన్ ఆత్మీయంగా సత్కరిం చి,సురేశ్ ప్రతిభను కీర్తించారు. **– ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**



### అన్నదానం

చెలిమిళ్లసంతోష్,లావణ్యఅమర్‌నాథ్‌ల తండ్రి సూర్యనారాయణ వర్థంతిని పురస్కరించుకుని సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్ద అన్నదానం నిర్వహించారు. **–ముషీరాబాద్,మేజర్ న్యూస్**

# దేశ ఉజ్వల భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది

## యువతకు ప్రధాన మంత్రి మోడీ సందేశం






ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. స్థిరమైన ప్రభుత్వ ఏర్పాటుతో దేశ రక్షణ అలాగే ప్రజల ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు స్పష్టమైన నిర్ణాయాలు తీసుకొను అవకాశం ఉంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ భారతీయ జనతా పార్టీ యువమోర్చ ఆద్వర్యంలో నమో నవ్ మతదాత సమ్మోళన్ కార్యక్రమాన్ని గురువారం ఎర్రగడ్డలోని గోకుల్ థీయోటర్ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లైవ్ విడియో ద్వార ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ దేశ ఉజ్వల భవిష్యత్తులో యువత ఓటు కీలక భూమిక పోషిస్తుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఏ సంక్షేమ పథకాలైనా యవతకు పెద్ద పీట వేస్తున్నాము. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యవతకు ముద్రా లోన్ లాంటి అనేక సౌకర్యాలు కల్పించడం దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. సభ్కా సాత్ సభ్కా వికాస్, బేటీ పడావ్ బేటీ బచావ్ లాంటి విధానాలను ప్రజల్లోకి తీసుకవెల్లి మంచి ఫలితాలు సాధించిన విషయం మీ అందరికి తెలుసు. గడిచిన 12 యేండ్లలో ఆర్థిక సంక్షోభాన్ని ధరిచేరనీయకుండా ప్రపంచంలో 70 వ స్థానంలో ఉన్న భారత దేశాన్ని నేడు 3వ స్థానానికి తీసుకరావడం బీజేపి ప్రభుత్వం సాధించిన విజయం అని తెలిపారు. భారత దేశాన్ని ఉన్నత శిఖరంలో చూడాలని మేము చేస్తున్న ఈ కృషికి మీ అందరూ తోడు నిలువాల్సిన అవసరం ఉందని సూచించారు. దేశ అభివృద్ధి ప్రజల ఉజ్వల భవిష్యత్తు మీరు వేసే ఓటుపై ఆధార పడి ఉంటుంది. ప్రతీ ఒక్కరు తమ ఓటును సమోదు చేసు కొని ఎన్నికల్లో తప్పకుండా తమ ఓటు హక్కును సద్వినియోపరుచుకోవాలని యవతకు మోదీ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్ష్యులు మహేందర్, కేంద్ర కోశాధికారి సాయి, నగర అధ్యక్ష్యులు సందీప్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి, నాయకులు కుంబాల గంగరాజు, ప్రేం కుమార్, కిలారి మనోహర్, శ్రీనివాస్ గౌడ్, చింటు, గణేష్ , భరత్, సాయి యాదవ్, చిన్నా యాదవ్, శ్రీజిత్ రాజ్, గణేష్ రెడ్డి, రజేష్ , సునిత తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ బి.జె.వై.ఎం. ఆధ్వర్యంలో నిర్వహించిన నమో నవ్‌మత్‌దాతా సమ్మేళన్‌లో పాల్గొన్న ఇన్‌ఛార్జీ టి. అమర్‌సింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃజాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని మోహినీ ఫంక్షన్ హాల్‌లో కార్వాన్ నియోజకవ ర్గం బి.జె.వై.ఎం. ఆధ్వర్యంలో నమో నవ్‌మతదాతా సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బి.జె.పి. కార్వాన్ ఇన్‌ఛార్జీ టి. అమర్‌సింగ్, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రాసేనారెడ్డి,గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డిజ్వర్‌సింగ్,బి.జె.వై.ఎం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల అనంత్‌కృష్ణజీ,బి.జె.పి.యువ నేత టి. యోగిరాజ్,లడ్డు యాదవ్, అంజనీ పింకీ పటేల్‌జీ,రాము యాదవ్, కాటమోని,మధుసూదన్‌జీ,చందు, శివ మామిడి,గడ్డి సిద్దుసిద్ధార్థ్,సచిన్ కామ్మేకార్,పరిమిచ్ఛితి కిరణ్ కుమార్,రక్షిత్, సాగర్,అరుణ్‌కుమార్,సంతోష్, నరేష్, మనోజ్,రాజు,సందీప్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్వాన్ ఇన్‌ఛార్జీ టి. అమర్‌సింగ్ సభనుద్దేశించి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఏన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు పార్టీ నేతలు,కార్యకర్తలు కృషి చేయాలని, ప్రజలకు ఓటు విలువ గురించికూడ వివరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఏన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ సీటును బి.జె.పి. పార్టీ కైవసం చేసుకునేవిధంగా ఇప్పటినుంచే ప్రతి కార్యకర్తలు,పార్టీ నేతలు శక్తి వంచన లేకుండా పాటుపడాలని అమర్‌సింగ్ కోరారు.

# నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని,అక్రమ కట్టడాలు నిరోధించాలి

## నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్ సభ్యులు

మియాపూర్,మేజర్ న్యూస్ : నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని ఎస్ వి ఎం హోటల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమిని నేరేడ్కో జాతీయ అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో సంస్కరణలు తీసుకరావాలని నాలా చార్జీలను భవనాల అనుమతులు తీసుకున్నప్పుడే హెచ్ ఎం డి ఏ కార్యాలయంలో కట్టించుకోవాలని అన్నారు. ఎఫ్ ఎస్ ఐ కూడా పరిమితి ఉండాలని అన్నారు. అదేవిదంగా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని,అక్రమ కట్టడాలు నిరోధించాలని కోరారు. ఈ సమావేశంలో నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్,చైర్మన్ చెన్నారెడ్డి, జనరల్ సెక్రటరీ కె.వి ప్రసాద్ రావు,సలహాదారులు సత్యం బాబు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్ రావు, ట్రెజరర్ సుభాష్,ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు,లక్ష్మీనారాయణ,వడ్డేపల్లి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.




## లతాఆనంద్‌రాజ్ దంపతులచే

## వనస్థలిపురం ఏ టైప్ కాలనీ పోచమ్మతల్లి ఆలయంలో చండీహోమం

-అన్నదానం -లతాఆనంద్‌రాజ్ దంపతులను సత్కరించిన ఆలయ కమిటి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఏ టైప్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో బుధవారం వనస్థలిపురం బిఆర్ఎస్ మహిళా విభాగం అద్యక్షురాలు జి.లతాఆనంద్‌రాజ్, డివిజన్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు, హుడా కాలనీ అధ్యక్షులు ఆనంద్‌రాజ్ దంపతులు అమ్మ వారి చండీహోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం అనంతరం ఆలయ కమిటి అధ్యక్షులు రాములు ఆధ్వర్యంలో అమ్మ వారి చీరల వేలం కార్యక్రమం నిర్వర్తించారు. ఈ సందర్భంగా లతాఆనంద్‌రాజ్ దంపతులు మాట్లాడుతూ ఆలయంలో అమ్మ వారి హోమం నిర్వహించి అన్నదానం చేయడం సంతోషంగా ఉందని, అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కాలనీలోని అమ్మ వారి ఆలయంలో జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు అవుతున్నారని ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ దంపతులు, కొలిశెట్టి అరుణ, మమతలు హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# అఖిల భారత విశ్వకర్మ మహాసభ మహేశ్వరం అధ్యక్షురాలుగా మహంకాళి వీణాకుమారి

## నియామక పత్రం అందజేసిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలుగా మహంకాళి వీణాకుమారి నియమితులయ్యారు. ఈ మేరకు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఉత్తర్వులు జారీ చేస్తు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీణాకుమారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను అఖిల భారత విశ్వకర్మ మహాసభ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షురాలుగా నియమించినందుకు విశ్వకర్మల అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని, మహాసభ పటిష్టానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన కౌలె జగన్నాదం, మహాసభ రాష్ట్ర, జిల్లా నాయకులకు ఈ సందర్భంగా వీణాకుమారి కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వకర్మల అభివృద్ధి కోసం అఖిల భారత విశ్వకర్మ మహాసభ వేదికగా తెలంగాణలో ఉన్న విశ్వకర్మలు అందరూ ఏకమై జాతి అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని ఈ సందర్భంగా జగన్నాదం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవంచ మురళి, అధికార ప్రతినిధి పడాల సతీష్‌చారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస్‌చారి, లీగల్ అడ్వైజర్ డా. పగిడోజు భాస్కరాచారి, యువజన నాయకుడు కౌలె అభిషేక్, మహిళా ఉపాధ్యక్షురాలు అశ్విని, రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, మహిళా కార్యదర్శి ఇందిర, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# సారస్వత పరిషత్తు ధర్మనిధి పురస్కారాలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలుగు సాహిత్యం లోని విభిన్న ప్రక్రియల్లో విశేష కృాఎషి చేసిన 8 మంది ప్రముఖులకు తెలంగాణ సారస్వత పరిషత్తు ధర్మ నిధి సాహిత్య పురస్కారాలు ప్రకటించింది. బూర్గుల రంగనాథరావు పురస్కారానికి కోటం చంద్రశేఖర్, డాక్టర్ కె. అంజిరెడ్డి పురస్కారానికి చంద్రశేఖర్ ఆజాద్, డా.తిరుమల శ్రీనివాసాచార్య పురస్కారానికి ఎం నారాయణ శర్మ, తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారానికి సమ్మెట ఉమాదేవి, ఆచార్య మడువు కులశేఖర రావు పురస్కారానికి దాస్యం సేనాధిపతి, డా. బి.యన్ శాస్త్రి పురస్కారానికి శ్రీరామోజు హరగోపాల్, నారపరాజు రాఘవ సీత పురస్కారానికి డాక్టర్ ఎన్. అనంతలక్ష్మి, డాక్టర్ బెజవాడ గోపాల్ రెడ్డి పురస్కారానికి డాక్టర్ బెల్లి యాదయ్య ఎంపికయ్యారని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి,ప్రధాన కార్యదర్శి డా.జె. చెన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీ సాయంత్రం ఐదున్నరకు పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే కార్యక్రమంలో పురస్కారాలు అందజేయనున్నట్టు పేర్కొన్నారు. పురస్కారం కింద 5000 రూపాయల నగదు, జ్ఞాపిక,శాలువాతో సత్కరిస్తామన్నారు.

# అంబరమంత సంబరంగా శ్రీ శ్రీ కళా వేదిక కవి సమ్మేళనం

**- హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో 127 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం.. - పలువురి ప్రశంసలు అందుకున్నా శ్రీ శ్రీ కళా వేదిక హైదరాబాద్ జిల్లా కమిటీ**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక 127వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం అత్యంత వైభవోపేతంగా హైదరాబాదులోని త్యాగరాయగానసభ మెయిన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళా ప్రపూర్ణ డాక్టర్ బోయి భీమన్న సతీమణి డాక్టర్ బోయి భీమన్న సాహిత్య నిధి ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి హైమావతి భీమన్న , ప్రముఖ సినీ నటుడు జబర్దస్త్ మురళి , పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర కళాకారుడు దర్శనం మొగలయ్యి విచ్చేసి తమ అమూల్యమైన సందేశాలను అందించారు. ఏ కవి దగ్గర ఒక్క రూపాయి రుసుము తీసుకోకుండా కమ్మని భోజనం పెట్టి కవికి సత్కారం చేసి ఇంత గొప్ప స్థానం కల్పిస్తున్నటువంటి శ్రీశ్రీ కళావేదిక సాహిత్య రంగంలో ప్రముఖమైనదని వారు కొనియాడారు. దేశంలో ఎక్కడ జరగని విధంగా ప్రతి నెల ఒక్కో జిల్లాలో జాతీయ శతాధిక కవి సమ్మేళనాలు నిర్వహిస్తూ తెలుగు భాషను, తెలుగు సంస్కృతిని, తెలుగు సాహిత్యాన్ని ప్రపంచ నలువైపులకు విస్తరింపజేస్తున్న అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ని, వారి వారి సేవలను కొనియాడారు. తెలుగు సాహితీ సాంస్కృతిక సంప్రదాయ స్ఫూర్తి రగిలిస్తూ,24 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రతాప్ కి అవార్డులు వెతుక్కుంటూ వస్తున్నాయని ఇటీవలే డా. బోయి భీమన్న జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారని సభలో వారు కీర్తించి ఆశీస్సులు అందించారు. ఇదే రోజు కత్తిమండ ప్రతాప్ జన్మదినోత్సవం సందర్భంగా కావడంతో దేశం నలుమూలల నుంచి వచ్చినటువంటి కవులు కళాకారులు ఆనందోత్సాహాలతో వారికి స్వాగతం పలకడం వేదమంత్రోచ్ఛారణతో పూర్ణకుంభంతో, సన్నాయి మేళాలతో స్వాగతం పలికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించడం సభలో ఇంకొక నూతన వరవడిని సృష్టించింది. నల్ల భాగ్యలక్ష్మి నిశ్శబ్ద స్వప్నం డాక్టర్ టి పార్థసారధి దశావతారాలు పుస్తకా ఆవిష్కరణలు జరిగాయి. పూటుకూరి మహేష్ రచించిన పాటను ఆవిష్కరణ సభలో కోలాహలంగా జరిగింది. అదేవిధంగా హైదరాబాద్ జిల్లా కమిటీ ఈ కార్యక్రమానికి ముందుండి నెల రోజులుగా వారు చేసిన కృషి ఎంతో అభినందనీయమైనది . డేబా విజయ్ కుమార్, గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, సతీష్ ఎర్ర, కరుణాకర్ ,నల్లా భాగ్యలక్ష్మి , సరళశ్రీ లిఖిత ఈ కార్యక్రమానికి ముందుండి వెన్నుదన్నుగా నిలిచారు. వేద పండితుల ఆశీర్వచనాల నడుమ 200 మంది కవులు కళాకారుల హర్షధ్వానాల మధ్య డాక్టర్ ప్రతాప్ జన్మదిన కేకు కట్ చేసి, కళాకారులు పాటలు, మంచిర్యాల నుంచి విచ్చేసిన చిన్నారులు డాన్స్ , కొయ్యలగూడెం నుంచి విచ్చేసిన చిరంజీవి టి. రేవతి నవ్య శ్రీ చేసిన కూచిపూడి నృత్యంతో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాకారులు రాముడు, సీతా లక్ష్మణుడు వేషధారణలో వారి ఆశీస్సులను చక్కని పాటల ద్వారా అందించారు. ఉదయము ఏడు గంటలకు మొదలైనటువంటి కార్యక్రమం నిర్విరామంగా నిర్విఘ్నంగా రాత్ర 9 గంటల వరకు రాత్ర తొమ్మిది గంటల వరకు 14 గంటలు ఎంతో వైభవంగా జరిగి ప్రతి కవిని పేరు పేరునా వేదిక మీద కవిత గానం చేయించి శాలువా మెమెంటో పూలదండ సర్టిఫికేట్ తో సగౌరవంగా సత్కరించి పంపించారు. ప్రతి కవి తన నోట శ్రీశ్రీ కళావేదికకు జేజేలు పలుకుతూ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా సత్కారం అందించిన శ్రీ శ్రీ కళావేదిక సాహిత్య సేవలను కొనియాడుతూ అత్యంత సంతోషంగా ఉందని తెలిపారు. అంగరంగ వైభవంగా ఓ పండుగ వాతావరణం లో ఈ జాతీయ శతాధిక కవి సమ్మేళనం జరగడం ఎంతో ఆనందాన్నిచ్చిందని కవులు సంతోషంగా వెలిబుచ్చారు. ఈ కార్యక్రమానికి దేశం నలువ నలుమూలల నుండి 200 మంది కవులు కళాకారులు విచ్చేసి తమ కవితలను ఆలపించారు. ఈ కార్యక్రమం జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి పర్యవేక్షణలో జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీభూషణం, మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. పార్థసారథి, కార్యదర్శులు పుల్లేటికుర్తి శ్రీనుబాబు, ఫిజిక్స్ అరుణ్ కుమార్, గుండాల రాకేష్ , శేషు కుమార్, గద్దె అనంతలక్ష్మి ఆధ్వర్యంలో చక్కని ప్రణాళికతో ఆదర్శవంతంగా జరిగింది. కార్యక్రమం ఆద్యంతం తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తూ ముందుండి నడిపిన హైదరాబాద్ జిల్లా కమిటీ వారికి చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అభినందనలు తెలిపారు. చక్కని ఏర్పాట్లు అందించిన హైదరాబాద్ కమిటీపై కవులందరి ప్రశంసలు జల్లు వారిపై కురిశాయి. ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రోత్సహించిన సాహిత్య భూషణ్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కి హైదరాబాద్ జిల్లా కమిటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# హైదరాబాద్ వేదికగా 31వ ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్

## హైటెక్స్‌లో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: మేజర్ న్యూస్; బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఏఐ) ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్ 31వ సదస్సు (ఏఐబిసి) 2024 హైదరాబాద్ వేదికగా జరగనుంది. హైటెక్స్ ఎగ్జిబిషన్ హాల్ నెంబర్ 2 లో ఈ నెల 27వ తేదీ నుండి 29 వరకు జరుగగనుంది. ఇందుకు సంబంధించిన బిఏఐ ,ఏఐబిసి నిర్వహకులు గురువారం నాడు ఇక్కడి యన్.ఏ.సి క్యాంపస్ లో పోస్టర్ ను ఆవిష్కరించి, వివరాలను మీడియాకు వెల్లడించారు.

శనివారం నాడు ఈ ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్ ను సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి ప్రారంభించనున్నారని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఏఐ) జాతీయ అధ్యక్షులు ఎస్.యన్.రెడ్డి, బిఏఐ మాజీ జాతీయ అధ్యక్షులు బొల్లినేని శీనయ్య, రాష్ట్ర అధ్యక్షులు కె.దేవేందర్ రెడ్డిలు వివరించారు. గౌరవ అతిథులుగా రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరవుతున్నారని వారు వివరించారు. మూడు రోజుల పాటు 800 వందల మందికి పై పాలుపంచుకుంటున్న ఈ సదస్సుస్సులో నిర్మాణ రంగంలో అధునాతన టెక్నాలజీ వంటి పలు అంశాల పై సెమినార్లు , టెక్నికల్ సెషన్స్ జరుగుతాయని వారు తెలిపారు. ఎగ్జిబిషన్ , వర్క్ షాప్స్ , అధునాతన నిర్మాణ పరికరాలను, నిర్మాణ మెటిరీరియల్ వంటి విషయాలపై మరింత అప డేట్ చేసేందుకు బిల్డర్స్ అసోసియేషన్ విభిన్న కార్యక్రమాలను నిర్వహించేందుకు కూడా కమిటీ చర్చించనుందని వారు వివరించారు.

ఈ సమావేశంలో సదస్సు కార్యదర్శి సచ్చిదానంద రెడ్డి, బిఏఐ మెంబర్స్ కమిటీ చైర్మన్ డి.వి.యన్ రెడ్డి, హైదరాబాద్ సెంటర్ చైర్మన్ భూపేందర్ సింగ్, కన్వెన్షన్ వైస్ చైర్మన్ బల్మూరి సుగుణాకర్ రావు , కన్వెన్షన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ సంకినేని కృష్ణారావు, కోశాధికారి నరేందర్ రెడ్డి,స కన్వెన్షన్ జాయింట్ సెక్రటరీ వి.సుధాకర్ లతో పాటు మెమెంటోస్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, ఫుడ్ కమిటీ వి.భాస్కర్ రెడ్డి, రిజిస్ట్రేషన్ కమిటీ జి.సంతోష్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.




★మూడురోజుల సదస్సు కార్యక్రమ వివరాలు

ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలకు హైటెక్స్ ఎన్ ఎ సి క్యాంపస్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి సదస్సును ప్రారంభిస్తారు. రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర రోడ్లు, భవననిర్మాణ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు గౌరవ అతిధులుగాను ఈ కార్యక్రమానికి హాజరవుతారు. అదేవిధంగా 28వ తేదీన ఉదయం 10,30 గంటలకు సదస్సులోని సాంకేతిక విభాగం సమావేశానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా విచ్చేసి సమావేశంలో ప్రసంగిస్తారు. ఇక 29 వ తేదీ ఉదయం 11.30 గంటలకు మూడోరోజు సదస్సు ముగింపు కార్యక్రమానికి కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగాను, కేంద్ర సమాచారశాఖ సహాయ మంత్రి దేవుష్ చౌహాన్ గౌరవ అతిథిగాను విచ్చేసి ప్రసంగిస్తారు. కాగా ఈ మూడురోజుల సదస్సులో ఆలిండియా బిల్డర్స్ అసోసియేషన్ కమిటీతోపాటు సదస్సు నిర్వాహక కమిటీ కార్యవర్గమంతా హాజరై సదస్సు కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 25): విద్యార్థులంతా చదువుతో పాటు క్రీడలు, యోగా, కరాటే వంటి సాధనాల పట్ల మక్కువ పెంచుకోవాలని కడ్తాల్ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడల్లో ప్రతిభావంతులైనవారికి ఉద్యోగ అవకాశాల్లో తగిన కోటాను కేటాయించి ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన వివరించారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కడ్తాల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్, కోకో, కబడ్డీ పోటీలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహించి మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదగాలంటే క్రీడలు అవసరమన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 28, 7వ డివిజన్ లో 10 లక్షల వ్యయంతో చేస్తున్న సిసి రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను డిప్యూటీ మేయర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు ప్యాచ్ వర్క్ పనులలో జాప్యం లేకుండా, త్వరితగతిన సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, కాంట్రాక్టర్ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అరుణ్, శివ, కాంట్రాక్టర్, స్థానిక వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ పర్యవేక్షించారు. గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో 33 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో ఈ యుజిడి పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెల, కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ఉపాధ్యక్షులు రవీందర్‌గుప్తా, జాయింట్ సెక్రటరీ మధు, రమేష్, సభ్యులు మనోహర్, బిక్షమయ్య, లక్ష్మీపతి, శేఖర్, అంజిరెడ్డి, యాదిరెడ్డి, బాలక్రిష్ణ, పద్మ, వాణి, రిక్మిణి, కృష్ణకుమారి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



కర్మన్ ఘాట్, మేజర్‌న్యూస్ః శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన హుండీ ఆదాయం 132 రోజులకి 40 లక్షల 71 వెయ్యి412 రూపాయలతో పాటు 229 అమెరికా డాలర్లు, 5 కెనడా డాలర్లు, 50 ఆస్ట్రేలియా డాలర్లు ఆదాయము భక్తుల ద్వారా స్వామికి చేకూరినట్లు గురువారం ప్రకటించారు. లెక్కింపు కార్యక్రమము కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాస శర్మ, శ్రీ టి. శేఖర్, సహాయ కమీషనరు, రంగారెడ్డి జిల్లా వారి పర్యవేక్షణలో, ఆలయ చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి, ధర్మకర్తలు మేక సురేందర్ రెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, చాతిరి మధుసూదన్ సాగర్, గూడూరు మధుసూదన్ రెడ్డి, చీర తిరుమలేష్, గోగిరెడ్డి అంజిరెడ్డి, చేగొని సురేష్ గౌడ్, మేకల యాదగిరి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, బిల్లకంటి కిరణ్ కుమార్ , ఎస్.శైలజ ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు, యూనియన్ బ్యాంకు కర్మన్ ఘాట్ బ్రాంచీ సిబ్బంది, తదితరుల సమక్షములో నిర్వహించడం జరిగింది.

# శ్రీరామ జన్మభూమి మందిర ప్రారంభం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల అత్యుత్సాహం

- రామ భక్తులపై కారణంగా పోలీసులు దాడికి దిగడం బాధాకరం - పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ డిజిపి రవి గుప్తకు వినతి పత్రం అందజేత



సోమాజిగూడ/మేజర్ న్యూస్:హిందువుల ఆరాధ్య దైవం శ్రీ రామచంద్ర భగవానుడు అయోధ్యలోని పరమ పవిత్ర శ్రీ రామ జన్మభూమి మందిరంలో శుభ సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం బాధాకరమని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సిద్దిపేట జిల్లా పరిధిలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ఘోరంగా దాడికి దిగారనీ, దాదావు 20 ఏళ్లుగా పాతుకుపోయిన అక్కడి పోలీసు అధికారులు సిద్దిపేట స్థానిక ఎమ్మెల్యే అండదండతో వీరంగం సృాష్టించారనీ వి.హెచ్.పి నాయకులు ఆరోపించారు .రాముడి ప్రణపతిస్తా చేస్తున్న సందర్భంలో పోలీసులు అకారణంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలపై దాడికి దిగడం శోచనీయమని అదేవిధంగా సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ లో శ్రీరాముడి విగ్రహంపై కలి బూట్ విసిరిన దుండగులను వదిలేసి.. హిందువులపై కేసులు నమోదు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు పోలిసు అధికారుల కి వినతి పత్రం అందజేశారు. అంతే కాకుండా నారాయణపేట జిల్లా పరిధిలోని కోస్గి పట్టణంలో అకారణంగా రామభక్తులపై పోలీసులు దాడి చేసి అక్రమ కేసులు పెట్టడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామనీ అన్నారు.రోడ్డుపై పడిన కాగితాలను ఆధారంగా చేసుకొని తమ మసీదు ముందు కాగితాలు వేశారని ముస్లింలు వచ్చి గలాట చేశారనీ, దాదావు గంటన్నర పాటు ధర్నా నిర్వహించిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారనీ అన్నారు. పోలీసుల ఎదుతే రాళ్లు, కర్రలతో రామ భక్తులపై ముస్లింలు దాడి చేసినా ప్రేక్షక పాత్ర వహించారనీ ఆరోపించారు.నారాయణపేట జిల్లాలోని కోస్గి పట్టణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో పోలీసులు అత్యుత్సాహంతో రామభక్తులపై అక్రమ కేసులు నమోదు చేయించడం దుర్మార్గమైన చర్య అని, కాంగ్రెస్ పెద్దల సూచన మేరకే కొంతమందిని అక్రమంగా కేసులో ఇరికించారన్నారు .కట్టడి చేయాల్సిన పోలీసులే ముస్లింలకు అండగా నిలబడటం దారుణమని, కోస్గిలో శాంతియుతంగా కొనసాగుతున్న ర్యాలీని భగ్నం చేసినా పోలీసులు పట్టించుకోలేదనీ అన్నారు.మరి ముఖ్యంగా పెద్దపల్లి జిల్లాతోపాటు, భాగ్యనగరంలోని ఖైరతాబాద్, ఎర్రగడ్డ పరిధిలో పోలీసులు చాలా దురుసుగా ప్రవర్తించారనీ, రామ భక్తులపై దాడికి దిగుతూ భయభ్రాంతులను సృాష్టించారనీ పేర్కొన్నారు. ఆ పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలిసు అధికారులను డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో పౌరులను సమానంగా చూస్తూ చట్టాన్ని గౌరవించాల్సిన పోలీసులే అక్రమ మార్గంలో మెజారిటీ ప్రజలపై దాడులకు దిగడం ఏమాత్రం ధర్మం కాదనీ, అధర్మంగా రమ భక్తులపై దాడి చేసిన దుర్మార్గులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు.డిజెపి రవి గుప్తా గారిని కలిసి అన్ని విషయాలు చర్చించామనీ, తరువాత సిద్దిపేట జోనల్ ఐజి తరుణ్ జోషి గారితో ప్రత్యేక సమావేశమై సిద్దిపేట ఏసీబీ గారి విషయమై ఫిర్యాదు చేశామనీ వారు పేర్కొన్నారు. అన్ని విషయాలు చర్చించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని తరుణ్ జోషి హామీనిచ్చినట్లు తెలిపారు.డిజిపిని కలిసిన వారిలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పండరీనాథ్ , ఉపాధ్యక్షులు శ్రీ డాక్టర్ రామ్ సింగ్ , ప్రచార ప్రముఖ్ శ్రీ పగుడాకుల బాలస్వామి , బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ శివ రాములు లు ఉన్నారు.

# వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ :పాతబస్తీ ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో వ్యభిచారం చేస్తున్నట్టు సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం ఆ గృాహంపై దాడి చేశారు. ఆ గృాహంలో ఇద్దరు కస్టమర్లని, ఒక యువతి తో పాటు,నిర్వాహకుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు,తదుపరి దర్యాప్తు నిమిత్తం ఐఎస్ సధన్ పోలీసులకు అప్పజెప్పిన టాస్క్ ఫోర్స్ పోలీసులు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఐఎస్ సదన్ పోలీసులు.

# గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



మాడ్గుల, మేజర్న్యూస్ (జనవరి 25): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించాలని కోరుతూ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో గ్రామస్థులు బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి నుండి ఆర్కపల్లి రహదారికి అనుసంధానంగా గతంలో వాగుపై నిర్మించిన వంతెన ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందిగా మారిన నేపథ్యంలో వాగుపై వంతెన నిర్మాణానికి చొరవచూపాలని ఎమ్మెల్యేను కోరగా స్పందించిన ఆయన వెంటనే సంబంధితశాఖ అధికారులకు ప్రతిపాధనలు సిద్ధం చేసేందుకు ఆదేశాలు జారీచేసినట్లు సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య తెలిపారు. అదే విధంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు, స్థానికంగా నెలకొన్న సమస్యలను వివరించగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ లక్ష్మయ్య పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేసినవారిలో బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ నాయకులు చలమల ఇంద్రారెడ్డి, సిరగోని సత్యంయాదవ్, జెల్ల ఆంజనేయులుగౌడ్, జెల్ల శేఖర్గౌడ్, కెఎన్ఆర్ యువసేన నాయకులు జెల్ల రమేష్గౌడ్ తదితరులు ఉన్నట్లు సర్పంచ్ వివరించారు.

# వికాస్ లైఫ్కేర్ లిమిటెడ్ 79 మిలియన్లకు దుబాయ్లోని స్కయ్ 2.0 క్లబ్లో గణనీయమైన వాటాలను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రఖ్యాత స్కయ్ 2.0 క్లబ్, దుబాయ్లో ప్రధాన వాటాలను కొనుగోలు చేయడంలో వికాస్ లైఫ్కేర్ లిమిటెడ్ ఇప్పటి వరకు అతిపెద్ద పెట్టుబడిని చేసింది. కొనుగోలు అనేది వికాస్ లైఫ్కేర్ లిమిటెడ్ మరియు హోల్డింగ్ కంపెనీ బ్లూ స్కై ఈవెంట్ హాల్ దుబాయ్ మధ్య సంతకం చేసిన షేర్ స్వాప్ డీల్, స్కయ్ 2.0 క్లబ్ వ్యాపారంలో 60% వాటాలను కొనుగోలు చేయడం మరియు సంబంధిత వ్యాపారంలోని అన్ని భవిష్యత్ వ్యాపార వ్యాపారాల కోసం. సుమారు 130 మిలియన్ల ఎంటర్ప్రైజ్ వాల్యుయేషన్లో సెగ్మెంట్. ఈ ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుంది. స్కై 2.0 అనేది మిడిల్ ఈస్ట్ మరియు ఆసియాలో అతిపెద్ద నైట్క్లబ్, ఇది ఒక అద్భుతమైన స్వతంత్ర, ఓపెన్-ఎయిర్ వెన్యూ ఉన్నత స్థాయి దుబాయ్ డిజైన్ డిస్ట్రిక్ట్ నడిబొడ్డున ఉంది. స్కై 2.0 ఏ ఇతర వేదిక వలె లేదు; స్కైస్లో అక్షరాలా గుర్తుండిపోయే సాయంత్రాలను వాగ్దానం చేసే ఒక అనుభవపూర్వక ట్రయల్బ్లేజర్, ప్రపంచ స్థాయి వినోదం, అద్భుతమైన సాంకేతికత మరియు శ్రేష్టమైన సేవలను అందజేస్తుంది. వినూత్నమైన మరియు అనుభవపూర్వకమైన, స్కై 2.0 వేదికలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం ద్వారా ఇంటరాక్టివ్ అనుభవాన్ని అందిస్తుంది. బెండబుల్ స్క్రీన్లు, గ్రాండ్ లైటింగ్ డిజైన్ మరియు వైవాసియస్ జాంటీ సౌండ్ సిస్టమ్ గోళాకారవు వేదిక గోడలను చుట్టి ఉంటాయి. సమస్యాత్మకమైన మరియు పరిపూర్ణతకు రూపకల్పన చేయబడిన, స్కై 2.0 యొక్క నిర్మాణ అద్భుతం దూరదృాష్టి గల నైట్లైఫ్ నిపుణులు మరియు అంతర్జాతీయ వాస్తుశిల్పుల అతుకులు లేని కలయిక నుండి ఉద్భవించింది, ఫలితంగా ఇంద్రియాలను ఆకర్షించే ఒక కళాఖండం ఏర్పడింది. స్కై 2.0 క్లబ్ వందలాది స్టార్-స్టడెడ్ ఈవెంట్లను నిర్వహించింది, అయితే ది కింగ్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ షారూఖ్ ఖాన్, స్వదేశీ రాప్ స్టార్ బాద్షా: ది ఇంటర్నేషనల్ ర్యాప్ సెన్సేషన్ లిటిల్ బేబీ; అమెరికన్ ర్యాప్ కింగ్ 50 సెంట్; మొరాకో స్టార్ ఫ్రెంచ్ మోంటానా మరియు మరెన్నో.స్కై 2.0 2023లో దాదావు 38.80 % నికర లాభ మార్జిన్తో వ్యాపారం నుండి 22.10 మిలియన్ స్థూల రాబడిని నమోదు చేసింది మరియు గత సంవత్సరంతో పోల్చినప్పుడు నమోదు చేయబడిన రాబడిలో 36 % వృాద్ధిని నమోదు చేసింది.

VIKAS
LIFECARE
LIMITED

# కేంద్రం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

ఆమనగల్లుమేజర్ న్యూస్ (జనవరి 25 ) కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం ఆమనగల్లు పట్టణంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ హాజరై మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురావడం జరిగిందని అందుకు వ్యతిరేకంగా ఒక్క సంవత్సరం పాటు పెద్ద ఎత్తున రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు నల్ల చట్టాలను రద్దు చేయాలని దీక్షలు, ధర్నాలు చేసినట్లు ఆయన చెప్పారు. దీంతో 700 మంది రైతులు అమరులై ఉవ్వెత్తున జరిగిన7 రైతాంగ పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటామని పార్లమెంటులో బిల్లు పెడతామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు హామీ అమలు చేయకపోగా డొంక దారిన నల్ల చట్టాలను అమలు చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. విద్యుత్ సంస్కరణలు, సహకార వ్యవస్థ, మార్కెటింగ్ వ్యవస్థ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడానికి పెద్ద ఎత్తున కుట్ర జరుగుతుందని, వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కుట్రలు కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత సంవత్సరం రైతు వ్యవసాయ కార్మిక సంఘాల, వామపక్ష ప్రజా సంఘాలు, ఇతర సంఘాల ఆధ్వర్యంలో జనవరి 26న పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేసినా కేంద్రంలో ఉన్న రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వము ఇప్పటికీ నల్ల చట్టాలను రద్దు చేయలేదని చెప్పారు. ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వం మతోన్మాద శక్తులతో జతకట్టి మోసం చెయ్యడానికి పెద్ద ఎత్తున కుట్రలు కుతంత్రాలు చేస్తుందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం చేయకపోగా నిత్యవసర వస్తువుల ధరలు పెద్ద ఎత్తున పెంచి ప్రజలపై భారాలు మోపు తుందని, రైతులు పండించిన పంటలకు ఇప్పటివరకు మద్దతు ధర ప్రకటించలేదని, ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్య చేస్తూ యంత్రాలను ప్రవేశ పెట్టుతున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లు గా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని ఆయన చెప్పారు. రైతు, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంజయ్య కార్యదర్శి జగన్, మల్లేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుమార్ నాయకులు వెంకటయ్య ఆంజనేయులు శివశంకర్ చెన్నయ్య అరుణ్ కురుమయ్య లాలు బాలు యాదయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో తుక్కుగూడ మున్సిపాలిటీ

- చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ - రావిరాల నాలుగో వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ పది లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన చైర్మన్

మహేశ్వరం,మేజర్న్యూస్(జనవరి 25): తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధి చేయడంగా లక్ష్యంగా పనిచేస్తున్నామని మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని రావిరాల నాలుగో వార్డులో కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్తో కలసి పది లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మధుమోహన్ మాగ్లాడుతూ.... మున్సిపాలిటీలోని ప్రతి వార్డు అభివృద్ధి కృషి చేస్తామని అన్నారు.అనంతరం రెండో వార్డులు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ బోద యాదగిరి రెడ్డి, లింగం నరసింహ, గున్నాల రవి, ఉప్పునూతల బాలయ్య , బాబు యాదవ్ , లింగం బిక్షపతి, సుయోధను, అంబోజీ శ్రీకాంత్ యాదవ్, ఉప్పునూతల అనిల్ , పాల్వాయి నవీన్,బుట్టి శివ రాజు గారు కందికంటి శ్రీకాంత్, ఉప్పునూతల సురేష్, స్థానిక మహిళలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబంలో ఒక విద్యావంతుడు ఉన్నట్లయితే ఆ కుటుంబం ఎంతో అభివృద్ధి చెందుతుంది

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కుటుంబంలో ఒక విద్యావంతుడు ఉన్నట్లయితే ఆ కుటుంబం భవిష్యత్తులో ఎంతో అభివృద్ధి చెందేందుకు ఎంతో దోహదపడుతుందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం నారాయణగూడలోని కేశవ మెమోరియల్ కాలేజీలోని సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్ళతోకల్సి ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అధ్యాపకులు అందరు మాట్లాడినట్లు మనం ఏదైనా సమస్య స్పష్టంగా ఉంటే వాటిని అధిగమించడానికి మీదగ్గర నుంచి ఒక మంచి స్ఫూర్తిదాయకమైన అంశం వస్తుందని, ఆలోచనలతోనే తాను అడిగిన దానికంటే ఏక్కువ అంశాలు ప్రస్తావనంకు వచ్చిందన్నారు. తాను విద్యార్థి రాజకీయాలనుంచే వచ్చానని, తప్పకుండా విద్యార్థులకు మంచి విద్యా భోధనను బోధిస్తారన్నారు. పరీక్షలకు 60 రోజులే సమయం ఉందని, త్వరలోనే గురుకులాలకు సంబంధించిన సమస్యలనుకూడా పరిష్కరిస్తామని, ఇంటర్మీడియేట్,ఎస్.ఎస్.సి. ఫలితాల్లో పిల్లలకు మానసికంగా ఒక లక్ష్యం నిర్ణయించి,ఈవిధంగా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధానోపాధ్యాయులనుంచి కమిట్‌మెంట్ తీసుకుంటున్నామన్నారు. వీటిని జిల్లా కలెక్టర్‌కుగాని, డి.ఈ.ఓ.కుగాని సమర్పించాలని, కమిట్‌మెంట్లు విషాదంతో రాయించి లక్ష్యంగా సాధించాలనే ఉద్దేశ్యంతో రాయిస్తున్నామని ,కించపరిచే ఉద్దేశం తమదికాదన్నారు. జిల్లా మంత్రి,కలెక్టరు దగ్గర నిధులు ఉన్నాయని, విద్యార్థులకు సంబంధించిన ప్రత్యేక తరగతులు నిర్వహించేటప్పుడు అక్కడ ఉండేటటువంటి మౌళిక సమస్యలైన త్రాగునీరు,స్నాక్స్‌కు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని,సుమారు పదివేల మంది విద్యార్థులకు ఈ సౌకర్యాలు కల్పిస్తామని,ఇంటర్మీడియేట్ ఆనేది జీవితంలో ఒక జంక్షన్‌లాంటిదని, విద్యార్థి దశలో నాయకత్వం చేపట్టి బాధ్యతలు నిర్వహించకపోతే భవిష్యత్తులో కుటుంబంలోగాని ఉద్యోగరీత్యా,వ్యవహారరీత్యా సక్రమంగా నిర్వహించలేమన్నారు. ఇంటర్మీడియేట్ విద్యార్థులందరి మైండ్ సెట్ వక్ర మార్గంలో పోకుండా ఉన్నత విద్యా వైపు తీసుకెళ్ళె బాధ్యత మనందరిమీద ఉందన్నారు. హైదరాబాద్ జిల్లా ఫలితాల్లో 10లోపు ర్యాంకు రావాలని,ఆలా వస్తేనే ఆగస్టు,15వ తేదిన వారిని ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. మీరు వెళ్ళిన తర్వాత ఉపాధ్యాయుల అందరితో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, వారిని మోటీవెట్ చేయాలని, జిల్లా కలెక్టర్‌గారు అడిగిన వెంటనే జిల్లా అధికారులు 45 మందిని 15 నియోజకవర్గాల్లో ఏర్పాటు చే యాలని, నియోజకవర్గానికి ముగ్గురు చొప్పున అక్కడ పాఠశాలలను పర్యవేక్షిస్తారని, మీరందరుకూడ జిల్లా అధికారుల పరిశీలనలో 60 రోజులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ హైదరాబాద్ జిల్లాలో గడచిన సంవత్సరాల్లో 10వ తరగతి, ఇంటర్మీడియేట్ ఫలితాలు ఆశించినంతగా లేవని,ఈ విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధిస్తారనే ఉద్దేశ్యంతో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సైన్స్,గణితం ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్‌తో డి.ఐ.ఒ.లు అందరూ కల్సి పిల్లలకు మెళకువలు నేర్పి పరీక్షల ఫోబియా లేకుండా చేయాలన్నారు. స్లిప్ టెస్టులు,మాక్ టెస్ట్‌లు నిర్వహించి,రివిజన్ చేపిస్తే,పిల్లలకు పరీక్ష ఫోబియా లేకుండా పరీక్షలు రాస్తారని,మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారి యాదయ్య,బి.సి.వెల్ఫేర్ అధికారి జి. ఆశన్న,మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ ,ఆర్.సి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో అభివృద్ధి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) ః ప్రజలందరి సహకారంతో కేసారం గ్రామాన్ని అభివృద్ధి చేసుకోగలిగామని సర్పంచ్ కాసుల రమేష్‌గౌడ్ అన్నారు. పంచాయతీ నిధులు రూ. 8లక్షలు వెచ్చించి నిర్మించి సీసీ రోడ్లను పంచాయతీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. దాతల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఉపసర్పంచ్ రజిత, గ్రామ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# అమ్మ ఒడి యాప్‌పై శిక్షణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) ఃగర్భిణీలు, బాలింతలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అమ్మఒడి యాప్‌లో నమోదు చేయాలని జిల్లా ఉపవైద్యాధికారి డా.దామోదర్ తెలిపారు. అమ్మఒడి యాప్ ఎలా ఉపయోగించాలి..... అందులో సమాచారాన్ని ఎలా పొందుపర్చాలి అన్నదానిపై డివిజన్ పరిధిలోని ఏఎన్‌ఎంలకు గురువారం చేవెళ్లలో శిక్షణ ఇచ్చారు. 38ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలోని 58మంది ఏఎన్‌ఎంలు శిక్షణలో పాల్గొన్నారు. ఇక నుంచి ప్రతి 15రోజులకు ఒకసారి దూరవిద్య, యాప్ ద్వారా శిక్షణ కార్యక్రమం, సమన్వయ సమావేశాలు ఉంటాయని తెలిపారు. అలాగే శిక్షణ పొందిన సిబ్బందికి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అందులో అందరూ ఉత్తీర్ణులు కావాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యురాలు వాణి, సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి, సంతోష, సుదర్శన్ పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా మల్లేపల్లి ఐటిఐలో ప్రతిజ్ఞ చేసిన టిజివో జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణా యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రాంగణంలో మోడల్ ఐ.టి.ఐ.క్యాంపస్‌లో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్నే బోయిన కృష్ణా యాదవ్ పాల్గొని, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు,ట్రైనింగ్ ఆఫీసర్ ఎం.బి. కృష్ణా యాదవ్, మల్లేష్ జాకీర్ ,శ్రీనివాస్,స్వప్న,భాష, అజయ్‌కుమార్,ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.బి. కృష్ణా యాదవ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని యువత పూర్తిగా సద్వినియోగం చేసుకుని,ఆ ప్రాంత అభివృద్ధి,రాష్ట్ర,దేశ భవిషత్తు ఈయువతమీదే ఉందని ఆయన కొనియాడారు.

### కలకొండ రహదారిలో వేగనియంత్రికల ఏర్పాటుకై అధికారులకు వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 25): మాడ్గుల మండల కేంద్రం నుండి కలకొండకు వెళ్ళే రహదారిలో వేగనియంత్రికలు లేక తరుచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు కలకొండ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతపల్లి బాలరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎల్లికంటి సైదులు, బిఆర్ఎస్ యూత్‌వింగ్ మండల కోశాధికారి గోరెంట్ల మల్లేష్‌యాదవ్‌లు తెలిపారు. ఈ మేరకు తమ గ్రామ రహదారిలో రోడ్డు ప్రమాదాల నివారణకు వెంటనే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం పంచాయతి కార్యదర్శి లింగం, ఎంపిడిఓ రాఘవులుతో పాటు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌లకు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలరాజుగౌడ్, సైదులు, మల్లేష్‌యాదవ్‌లు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ అధికారులకు ఇచ్చిన వినతిపత్రాల గురించి వెల్లడించారు. అధికారులకు వినతిపత్రాలు అందజేసినవారిలో కలకొండ బిఆర్ఎస్ నాయకులు దొంకి శ్రీను, పల్లె రాజుగౌడ్, చింతపల్లి వెంకటయ్య గౌడ్, రాములు, దొంకి నవీన్, బూరెల చంద్రయ్య, మేకల సైదులు తదితరులు ఉన్నారు.



# గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా ప్రొ. కోదండరామ్ నియమితులయినందున ఘనంగా సత్కరించిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గవర్నర్ కోటా ఏమ్మెల్సీ ప్రొ. కోదండరామ్ నియమితులయిన సందర్భంగా గురువారం టి.ఎన్.జి.వోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా ప్రొ. కోదండరామ్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ ప్రొ. కోదండరామ్ సేవలు అటు ఉద్యోగులకు ఇటు నిరుద్యోగులకు ఎంతో అవసరమని,రానున్న రోజుల్లో వారి నాయకత్వంలో రాష్ట్రం మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు బి. శంకర్‌తోపాటు టి.జె.ఎస్. గ్రేటర్ అధ్యక్షులు నర్సయ్య పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలి

– సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్



కొత్తూర్, మేజర్‌న్యూస్(జనవరి 25): భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ కోరారు. 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తూర్ మండలం ఎస్.బిపల్లి గ్రామపంచాయతితో పాటు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం అంబటి ప్రభాకర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## యాచారంలో ఘనంగా ఓటర్ల జాతీయ దినోత్సవం

- **ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోవాలి**
- **పరిపాలన సౌలభ్యం కోసం ఓటు హక్కు చాలా విలువైనది**
- **కొత్త ఓటర్లను ఎన్నికల జాబితాలో చేర్పించాలి**
- **యాచారం తహసీల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి**

యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 25): యాచారం మండల తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఓటర్ల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అనంతరం యాచారం తాసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఓటు హక్కు పైన. ప్రజాస్వామ్యం పైన ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్త ఓటర్లను ఎన్నికల జాబితాలో చేర్పించాలని కోరారు.